## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:33 | మంగళవారం,ఆగస్ట్ 27, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

## •రైతులు,ప్రజలకు రుణాల విషయంలో తీరు మార్చుకోవాలి

రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా బ్యాంకుల నిర్ణయాలు ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లు తమ తీరు మార్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకువచ్చిందని. నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని.. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని తెలిపారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలన్నారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని, ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాల్సిఉందని చెప్పారు. సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశమైంది. 231 ఎస్ఎల్‌బీసీలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి బ్యాంకుల సహకారంపై చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశం పైనా చర్చించారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాల్సి ఉంది. కేంద్రం.. జీఎస్టీలో సంస్కరణలు తీసుకొచ్చింది. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజలను నియంత్రించ కూడదన్నారు. తదుపరి సంస్కరణల దిశగా ప్రజలను ప్రోత్సహించాలి. అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాల్ విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారవుతోంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి. 2047 నాటికి భారత్ బలమైన ఆర్థికవ్యవస్థగా తయారవుతుంది. ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కాదు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల కోసమే ఆలోచిస్తా. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థికసంస్థలు పని చేయాలని చంద్రబాబు అన్నారు.

పేజి 2లో ▶




# బంగాళాఖాతంలో అల్పపీడనం

## అధికారులను అప్రమత్తం చేసిన హోంమంత్రి


2లో..

# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

## తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరికలు


2లో

# బీహార్‌లో రాహుల్ ఓటర్ అధికార యాత్ర

## పాల్గొన్న సిఎం రేవంత్, డిప్యూటి భట్టి, మంత్రులు



పాట్నా, : బీహార్ లో ఓటర్ అధికార యాత్ర తిరిగి ప్రారంభమైంది. మంగళవారం బీహార్ లోని సుపాల్ లో సాగుతున్న ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో కలసి ప్రియాంకగాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఆర్జేడీనేత తేజస్వి యాదవ్, ఇండియా బ్లాక్‌కు చెందిన ఇతర ప్రతినిధులతో పాటు నేతలంతా కారు పైకప్పుపై కూర్చుని ప్రజలకు అభివాదం చేశారు. ఒకరోజు విరామం తీసుకున్న వోట్ అధికార్ యాత్ర మంగళవారం తిరిగి ప్రారంభమైంది. ఆదివారం అరారియాలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీమాట్లాడుతూ..బీహార్‌లోని అన్ని భారత కూటమి నియోజకవర్గాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఐక్యంగా పనిచేస్తున్నాయన్నారు. మంచి ఫలితాలుంటాయని చెప్పారు. ప్రతిపక్ష కూటమిలోని అన్ని నియోజకవర్గాలు ఐక్యంగా పనిచేస్తున్నాయి. మేం సైద్ధాంతికంగా,రాజకీయంగా కలుపుకుపోతున్నామన్నారు. పరస్పరం ఒకరినొకరు గౌరవించుకుంటూ పోతున్నామన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఇండియా కూటమి త్వరలో మేనిఫెస్టోను విడుదల చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.




## భాజపా నేతకు కానుకగా ఫుట్‌బాల్.. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్న నిరసన


మిగతాది 2లో

## దొంగ ఓట్లంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం.. ప్రజల్ని అవమానించడమే: బండి సంజయ్


మిగతాది 2లో

# ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

## హత్యాచార నిందితుడికి 51 ఏళ్ల జైలుశిక్ష



బాలికపై అత్యాచారం కేసులో నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.
నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి తీర్పు వెలువరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పీఎస్‌లో మహ్మద్ ఖయ్యూమ్ అనే వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగగా.. తాజాగా తీర్పు వెల్లడైంది. అంతేకాదు.. 85 వేలు జరిమానా విధిస్తూ బాధితురాలికి 7 లక్షల పరిహారం అందించాలని నల్గొండ జిల్లా కోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలానికి చెందిన బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు ఖయ్యూంకి ఈ కఠిన కారాగార శిక్షను కోర్టు విధించింది. తిప్పర్తి గ్రామం, మండలానికి చెందిన నిందితుడు ఖయ్యూంను ఎస్సీ ఎస్టీ కోర్ట్ జడ్జి రోజా రమణి దోషిగా తేల్చారు.

వివరాలు 2 లో..

# రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్దామా

## మహేశ్ కుమార్ గౌడ్‌కి రఘునందన్ రావు సవాల్

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ బాధ్యత మరిచి మాట్లాడుతున్నారని భాజపా ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. మా పార్టీ ఎంపీలందరం రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్తాం.. దానికి మీరు కూడా సిద్ధమా అని సవాల్ విసిరారు. రాజీనామా చేసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఓటు చోరీపై పీసీసీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలపై రఘునందన్‌రావు ఘాటుగా స్పందించారు.
"పీసీసీ అధ్యక్షుడిగా ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. ఓటు చోరీ చేస్తే దేశంలో ఉన్న అన్ని పార్లమెంట్ స్థానాల్లో మేమే గెలుస్తాం కదా.



వివరాలు 2 లో..

# ఎలక్ట్రిక్ వాహనరంగంలోకి మారుతి

- తొలి ఇవి- విటారా ఉత్పత్తి ప్రారంభం
- వంద దేశాలకు ఎగుమతి లక్ష్యంగా ఉత్పత్తులు
- గుజరాత్ హన్సల్‌పూర్ ప్లాంట్‌లో ప్రారంభించిన మోడీ






భారత ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలకు అందిస్తున్న ప్రోత్సాహంతో అనేక కంపెనీలు భారత అవసరాలతో పాటు- విదేశాలకు ఎగుమతి చేసేందుకు ఎలక్ట్రిక్ కార్లు, ఈవీ స్కూటర్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ కంపెనీ తయారు చేసిన తొలి మేడిన్ ఇండియా ఎలక్ట్రిక్ కారు విదేశాల్లోనే అమ్మకాలకు సిద్ధం అయ్యింది. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం క్రమంగా పెరుగుతోంది. ఈక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని హన్సల్‌పుర్ మారుతీసుజుకీ మోటార్ ప్లాంట్‌లో రెండు కీలక ప్రాజెక్టులు ప్రారంభించారు. మారుతీ సుజుకీ తొలికారు ఇ-విటారా తో పాటు- హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్‌ ఉత్పత్తి చేసే తొలి ప్లాంట్‌కు జెండా ఊపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, జపాన్ రాయబారి కీచీ ఒనొ పాల్గొన్నారు. భారత్ స్వాలంబన సాధించేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు ఇది ప్రత్యేకమైన రోజు. ఇక్కడ ఉత్పత్తి కానున్న కార్లు 100 దేశాలకు ఎగుమతి కానున్నాయని ఈ కార్యక్రమానికి ముందు మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇ-విటారా తొలికారు యూకేకు ఎగుమతి కానుంది. తొషిబా, డెన్సో, సుజుకీసంస్థల భాగస్వామ్యంతో ఆ ప్లాంట్‌లో హైబ్రిడ్ బ్యాటరీ ఎలక్ట్రోడ్స్‌ తయారుకానున్నాయి. దాంతో 80 శాతం బ్యాటరీ దేశీయంగా సిద్ధం కానుంది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ తన తొలి విద్యుత్ కారు ఇ-విటారా జనవరిలో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఈ కారును 100కు పైగా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా భారత్‌ను గ్లోబల్ ప్రొడక్షన్ హబ్‌గా తీర్చిదిద్దాలనుకుంటున్నట్లు సుజుకీ మోటార్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ తొషిహిరో సుజుకీ అప్పుడు వెల్లడించారు. మారుతీ సుజుకీ ఇ-విటారా రెండు బ్యాటరీ ఆప్షన్లతో వస్తోంది. 49 కిలోవాట్ అవర్ బ్యాటరీతో వస్తున్న కారు 144 హెచ్‌పీ శక్తిని, 189 కప టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 61÷ఔర బ్యాటరీ 174 బీహెచ్‌పీని 189 కప టార్క్‌ను విడుదల చేస్తుందని తెలుస్తోంది. అతిపెద్ద బ్యాటరీ వేరియంట్ 500 కిలోమీటర్లకు పైగా రేంజ్ ఇస్తుందని కంపెనీ ప్రదర్శించిన వీడియోలో పేర్కొంది. భారత్‌లో ఇ-విటారా తయారీకి రూ.2,100 కోట్లు- వెచ్చించినట్లు- మారుతీ సుజుకీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ హిసాషి టకేయుచి గతంలో తెలిపారు. మారుతీ సుజుకీ ఈవీలు కొనుగోలు చేసేవారికి స్మార్ట్ హోమ్ ఛార్జర్, ఇన్‌స్టలేషన్ సపోర్ట్‌ను అందించనున్నట్లు- తెలిపారు. తొలిదశలో 100 ప్రధాన నగరాల్లో ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయాలను అందించనున్నట్లు- వివరించారు. ప్రతి 5-10 కిలోమీటర్లకు మారుతీ సుజుకీ ఛార్జింగ్ పాయింట్లను అందుబాటు-లోకి తేనున్నట్లు- చెప్పారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాలంటే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలో పలు చోట్ల ఇప్పటికే వర్షాలు కురుస్తుండటంతో హోం మంత్రి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో దిశా నిర్దేశం చేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడం కారణంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచించారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

# మారుతున్న కాలానుగుణంగా బ్యాంకర్లు మారాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్ హెచ్ జీ రంగాలు, రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలపై అధికారులతో చర్చించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు- అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చలు జరిపారు. ఎస్ఎల్ బీసీ సమావేశాలు.. రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని సూచించారు. రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా మారుతున్నాయని చెప్పారు. ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అధికారులకు సూచించారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందన్నారు. ఈ క్రమంలోనే ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వ్యాఖ్యానించారు. పేదలు- ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నట్లు- తెలిపారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానన్నారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. సిఎస్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా నేతకు కానుకగా ఫుట్‌బాల్..

### ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్న నిరసన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో భాజపా వ్యవహారంపై ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. భాజపా రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీకి కానుకగా ఫుట్‌బాల్ ఇచ్చి నిరసన తెలిపారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పార్టీ వ్యవహారంపై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో తనను ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ తివారీని కలిస్తే.. రామచందర్ రావును కలవమంటున్నారు. రామచందర్‌రావును కలిస్తే.. అభయ్ పాటిల్‌ను కలవమంటున్నారు. ఒకరిని కలిస్తే మరొకరి పేరు చెబుతున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షుల తీరు, పార్టీ కార్యక్రమాల్లో సమన్వయ లోపంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్దామా

మొదటి పేజీ తరువాయి



మీరెందుకు 8 ఎంపీ స్థానాలు గెలుస్తారు? అసదుద్దీన్ ఎలా గెలుస్తారు. దమ్ముంటే మీ 8 మంది ఎంపీలతో రాజీనామా చేయించండి. మేమూ రాజీనామా చేస్తాం. కొత్త ఓటర్ లిస్ట్‌తో మళ్లీ ఎన్నికలకు వెళ్దాం. అప్పుడు వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలుస్తాయి. భాజపాను అడిగి కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చారా? కుంటి సాకులు చెప్పకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. కాళేశ్వరంపై నిజాయితీగా కమిషన్ నివేదికను రాష్ట్ర ప్రజల ముందు ఉంచాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణ లోపంతోనే యూరియా కొరత ఏర్పడింది. ఇతర రాష్ట్రాల్లో లేని యూరియా కొరత తెలంగాణలోనే ఎందుకు వచ్చింది?" అని రఘునందన్‌రావు ప్రశ్నించారు.

## దొంగ ఓట్లంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం.. ప్రజల్ని అవమానించడమే: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

కరీంనగర్: ఓట్ల చోరీ అంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 30 ఏళ్లుగా తాను ప్రజాప్రతినిధిగా ఉన్నానని చెప్పారు. వార్డు మెంబర్ కానివాళ్లు కూడా విమర్శించడం సరికాదన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

"దొంగ ఓట్లు అంటూ కాంగ్రెస్ నేతలు చేసే దుష్ప్రచారం ప్రజలను అవమానించడమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలకు ఒక్క పైసా అయినా ఇచ్చిందా? కేంద్రం నిధులు ఇస్తుందనే ఇప్పుడు స్థానిక ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు రాత్రిపూట యాత్రలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. కరీంనగర్‌లో ప్రతి ఓటూ పరిశీలించి దొంగ ఓట్ల తీసేయాలి. రెండు చోట్ల ఓటు వేయడం ఎవరికైనా సాధ్యమా?అవగాహన లేకుండా ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఓట్ల చోరీ గురించి కాకుండా సీట్ల చోరీ గురించి మాట్లాడాలి. రొహింగ్యాల విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు. దేశం ముఖ్యమా? ఓటు బ్యాంకు ముఖ్యమా?అప్పుడు భారత రాష్ట్ర సమితి.. ఇప్పుడు కాంగ్రెస్.. రెండూ అదే తరహా రాజకీయాలు చేస్తున్నాయి" అని బండి సంజయ్ విమర్శించారు.

# వినాయక వ్రతం ఎప్పటిలోగా ఆచరించాలి?

## ఈ నవరాత్రులపై గ్రహణ ప్రభావమెంత?



ఊరూవాడా కొలువై ఉండ్రాళ్లు ఆరగించే బొజ్జ గణపయ్య.. మనలో ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపి మనల్ని ఆశీర్వదించేందుకు మండపాల్లోకి విచ్చేస్తున్నాడు. దేశమంతా ఎంతో వైభవంగా నిర్వహించే పండుగ వినాయక చవితి ఆగస్టు 27న జరగనుంది. సిద్ధి, బుద్ధి ప్రదాత అయిన విఘ్నేశ్వరుడి వ్రతం బుధవారం రావడం చాలా విశేషం. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఆచరించడం ఉత్తమం.

### నాయతి నాయయతీతి వ నాయకః విశేషణ నాయకః వినాయకః

పూర్వ జన్మ పాప పుణ్యాలకు సరిపడే తీరులో మనల్ని నడిపించేవాడు గణాధిపతి. అలాంటి గణేశుడిని వినాయక చవితిరోజు ఒక్కరోజు పూజించినా సకల పాపాలు నశించి, విఘ్నాలు తొలగి శుభాలు కలుగుతాయి. భారతీయ సనాతన ధర్మంలో షోడశ కర్మలు (1. గర్భాదానంబీ 2. పుంసవనంబీ 3. సీమంతం -జననానంతర సంస్కారములు (పుట్టిన తరువాత)బీ 4. జాతకర్మబీ 5. నామకరణంబీ 6. నిష్క్రమణబీ 7. అన్నప్రాశనబీ 8.చూడాకరణబీ 9. కర్ణవేదబీ 10. అక్షరాభ్యాసంబీ 11. ఉపనయనంబీ 12. వేదారంభంబీ 13. కేశాంతబీ 14. సమావర్తనబీ 15. వివాహంబీ 16. అంత్యేష్టి) ఆచరించాలన్నాబీ శుభకార్యాలు, వ్రతాలు చేయాలన్నా విఘ్నేశ్వరుడి పూజలేకుండా ఆచరించరాదని శాస్త్రం చెబుతోంది.పాప పుణ్యాలను తొలగించి మోక్షాన్ని ఇప్పించే గణపయ్యను వినాయక చవితి రోజున పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి.

### మట్టి విగ్రహాన్నే ఎందుకు పూజించాలి?

చెరువులు, నదుల వద్ద ఉన్న మట్టితో విఘ్నేశ్వరుడిని చేసి ఆ ప్రతిమను పూజించాలంటోంది శాస్త్రం. ఈ సృష్టి మొత్తం ఒకే పదార్థం నుంచి ఏర్పడింది (ఏకమై పరమై) .. తిరిగి అదే పదార్థంలో లయమవుతుందనేది వేదమంత్రం చెప్పింది. ఏ మట్టి నుంచైతే విఘ్నేశ్వరుడు వినాయక రూపంలో ఆవిర్భవించి పూజలందుకున్నాడో, అదే మట్టిరూపం తిరిగి యథాస్థానంలో లయమవుతుంది. అనగా, ఈ సృష్టిలో ప్రతి ప్రాణీ ఏ భగవంతుడి వద్ద నుంచి వచ్చిందో తిరిగి అక్కడే లయం అవ్వాలి. ఈ మధ్యలో ధర్మ మార్గంలో నడుస్తూ భక్తి మార్గాన్ని పెంపొందించుకుంటూ జ్ఞానమార్గాన్ని వెతుక్కుంటూ మోక్షమార్గాన్ని సంపాదించి ఆ పరమాత్ముడిలో లయం కావాలనేటువంటి నిగూఢ రహస్యం ఈ వ్రతంలో దాగి ఉంది. అందువల్ల మట్టి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించాలి.

### గ్రహణ ప్రభావం

విఘ్నేశ్వరుడి వ్రతం అనంతరం గణేశ నవరాత్రులు ఆచరించడం శాస్త్రసమ్మతం. గణపయ్యకు పత్రి పూజ చేస్తూ ఆయా ప్రాంతాల్లో ఆచారాలను బట్టి 1, 3, 5, 7, 9, 11, 21 రోజుల పాటు పూజించడం ఆచారం. అయితే, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సెప్టెంబర్ 7న రాహుగ్రస్త చంద్ర గ్రహణం ఏర్పడనుండటంతో అంతకుముందే గణేశ్ నిమజ్జనం పూర్తి చేసుకోవడం ఉత్తమం.

### 21 రకాల పత్రాలు ఇవే..

విఘ్నేశ్వరుడికి అనేక రూపాలు ఉన్నాయి. పురాణాలు, ఆగమ శాస్త్రాల్లో గణపతికి 33 రూపాలు వర్ణించబడ్డాయి. ప్రతీ రూపానికీ ప్రత్యేక ఆరాధన, ఫలితాలను చెప్పారు. వినాయక చవితి రోజున సింహాసనంపై కూర్చొన్న నాలుగు లేదా ఆరు చేతులు కలిగిన గజముఖంతో ఉన్నటువంటి ముఖ్యంగా ఒక చేతిలో కుడుములు, మరో చేయి ఆశీర్వచనం ఇచ్చేలా ఉన్నటువంటి మట్టిగణపతిని పూజించడం శ్రేష్ఠం. వినాయక వ్రతంలో ఏకవింశతి పత్ర పూజ (21) ఎంతో ప్రాధాన్యమైనది. ఆ పత్రాలన్నీ ఔషధ గుణాలతో కూడినవి కావడంతో భాద్రపదమాసంలో ఇంట్లో పూజలు చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు ఉండవని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.

### నిష్ఠగా నిమజ్జనం

వినాయక వ్రతం అనంతరం నిమజ్జనం ఎంతో కీలక ఘట్టం. విఘ్నేశ్వరుడిని ఎంత భక్తితో పూజిస్తామో, వినాయక నిమజ్జనాన్నీ అంతకంటే ఎక్కువ భక్తిశ్రద్ధలతో ఆచరించాలి. విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసే రోజు ఉపవాసం ఆచరించాలి. విఘ్నేశ్వరుడి నిమజ్జనం సముద్రం/నదులు/తటాకములు/ఇంట్లో లోతైన పాత్రల్లో గానీ భక్తి శ్రద్ధలతో, ఎలాంటి ఆడంబరాలకు పోకుండా చేయాలి. విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించకూడదు. ఆరోగ్యం రీత్యా ఉపవాసం చేయలేనటువంటి వారు విఘ్నేశ్వరుడికి సమర్పించిన లేదా నివేదించిన ప్రసాదాలను మాత్రమే స్వీకరించాలి. నిష్ఠగా వినాయక వ్రతాన్ని ఆచరించిన వారికి స్వామివారి అనుగ్రహం లభిస్తుంది. వినాయక వ్రతాన్ని ఆచరించేటప్పుడు గణపతి కథలను వింటూ అక్షింతలను దగ్గర పెట్టుకోవాలి. వ్రతం పూర్తయ్యాక వాటిని తలపై వేసుకోవాలి. మరీ ముఖ్యంగా వినాయక వ్రత కథలలో శమంతకోపాఖ్యానం కచ్చితంగా పఠించడం ద్వారా అపనిందలు తొలగి శుభాలు కలుగుతాయి.

# బంగాళాఖాతంలో బలపడనున్న అల్పపీడనం

మొదటి పేజీ తరువాయి

వాయువ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల వెంబడి అల్పపీడనం ఏర్పడిందని.. ఇది రాబోయే రెండు రోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి మరింత బలపడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు (ఐ.శా శ) కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు- భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సోమవారం వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఒడిశా వెస్ట్ బెంగాల్ తీరాలకు సమీపంలో ఉపరితల ఆవర్తనం కొనసాగిందని.. దీని ప్రభావంతో మంగళవారం ఉదయం అదే ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం సగటు- సముద్ర మట్టం నుంచి 7.6 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతూ.. ఎత్తు పెరిగే కొద్ది నైరుతి దిక్కుకు వాలి ఉందని తెలిపారు. ఈ అల్పపీడనం రాగల రెండు రోజుల్లో వాయువ్యదిశలో కదిలి మరింత బలపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రుతుపవన ద్రోణి ఈరోజు గంగానగర్, శిరసా, ఆగ్రా, బండ, సిద్ధి, సంబల్పూర్, వాయువ్య బంగాళాఖాతం ప్రాంతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం కేంద్రం, ఆ తర్వాత తూర్పు ఆగ్నేయ దిశలో తూర్పు, మధ్య బంగాళాఖాతం వరకు సగటు- సముద్రం మట్టం నుంచి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రేపు(బుధవారం), ఎల్లుండి(గురువారం) రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వివరించారు. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు పేర్కొన్నారు.

# ఫోక్సో కేసులో నల్లగొండ కోర్టు సంచలన తీర్పు

మొదటి పేజీ తరువాయి

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో బలమైన సాక్ష్యాధారాలను తిప్పర్తి ఎస్ఐ శంకర్ దాఖలు చేశారు. జడ్జి రోజా రమణి ఈ తరహా తీర్పును వెలువరించడం ఈ నెలలో ఇది రెండోసారి. బాలికను అత్యాచారం చంపేసిన వ్యక్తికి నల్గొండ పోక్సో కోర్టు ఉరి శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 2013లో ఈ ఘటన జరిగింది. నల్గొండ హైదర్ఖాన్ గూడలోని ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న 11 ఏండ్ల బాలికపై మాన్యం చెల్కకు చెందిన మహ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. రేప్ చేసిన విషయం ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతో బాలిక మెడకు చున్నీ బిగించి హత్య చేశాడు. తర్వాత డెడ్ బాడీని డ్రైనేజీలో పడేశాడు. ఈ ఘటన 2013, ఏప్రిల్ 28న జరిగింది. బాలిక కనిపించకపోవడంతో పేరెంట్స్ నల్గొండ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశాక విచారించిన పోలీసులు.. 2015లో చార్జిషీట్ దాఖలు చేశారు.పదేండ్ల పాటు- సుదీర్ఘ వాదనలు, వాయిదాలు కొనసాగాయి. నిందితుడు ముక్రంను పోక్సో కోర్టు దోషిగా తేల్చింది. దీంతో నిందితుడు ముక్రంకు ఉరిశిక్ష విధిస్తూ పోక్సో కోర్టు ఇన్ ఛార్జి జడ్జి జస్టిస్ రోజా రమణి తీర్పు వెలువరించారు. దీంతో పాటు- రూ.1.10 లక్షల జరిమానా విధించారు.

జనసముద్రం
మంగళవారం,ఆగస్ట్ 27, 2025

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలి.

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి.
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26**

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు రాష్ట్ర ప్రజలకి అనేక హామీలను ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం అరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు ఈరోజు మహబూబాబాద్ పట్టణం లో గల బట్టుఅంజన్న నగర్ లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అనేక వాగ్దానాలు




ఇచ్చింది. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు కావొస్తుంది కానీ ఇంతవరకు ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక పోగా అనేక కుంటి సాకులు చెప్పుతూ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు న్న వారిపై అక్రమ కేసులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో అర కోరగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేసి వాటికి అనేక ఆంక్షలు,నిబంధనలు విధిస్తూ ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రభుత్వ అధికారులు ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నేతలే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తు వాళ్ళకి అనుకూలమైన వారికి ఇస్తున్నారని పొమ్మయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,అలాగే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు,పార్టీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు జిన్నా కవిత, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సట్ల యాకయ్య, పి వై ఎల్ నాయకులు దారావత్ సుమన్, గుగులోత్ గణేష్, ఏఐటిఎంఎస్ జిల్లా నాయకులు బానోత్ వీరన్న, బట్టు అంజన్న నగర్ వాసులు దారంగుల ఎల్లమ్మ, సంపంగి పచ్చయ్య, శ్రీదేవి, డారంగుల వెంకన్న, జిల్లాల వెంకటలక్ష్మి, బోయిన ఉప్పలయ్య, బాగా శ్రావణి, ఆలకుంట్ల సాయిలు, బానోత్ వీరన్న, యశోద, సంపంగి రాజశేఖర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే కల్వకుంట్ల రాజేశ్వరరావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కోరుట్ల నియోజకవర్గం (ఆగస్టు26) జనసముద్రం న్యూస్**



మెట్ పల్లి పట్టణంలో%శ్రీ% కీ.శే ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మరియు మెట్ పల్లి ఖాదీ గ్రామఉద్యోగ్ ప్రతిష్టన్ సంస్థ చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా వారికి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగినప్పుడు మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసినారు మెట్ పల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మినీ వాటర్ ట్యాంకులు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు పతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమం చేసినారు ప్రాంతానికి చేసిన సేవలు మరువలేరు అని అన్నారు అనంతరం సివిల్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ మనల లింగా రెడ్డి మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,ఎండి జాఫర్,తోగిటి నాగరాజు,బైండ్ల శ్రీకాంత్,రెండ్ల వెంకటేష్,ఎట్టేం మల్లేశ్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,శ్రీలోక్ మజ్జు,సమీర్ సర్కార్,జగదీష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగినా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను తక్షణం పరిష్కరించాలి
- సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.26) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణం ప్రభుత్వము స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని అన్నారు.భువనగిరి మండల పరిధిలోని




చీమలకొండూరు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి పంచాయతీ కార్యదర్శికి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఇంక 30,40 మందికి పైగా ఇల్లు లేని పేదలు ఉన్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా రాజకీయాలు చేస్తున్నారని, ఇప్పటికైనా అర్హత ఉన్న పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. గతం నాలుగైదు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం దరఖాస్తు పెట్టుకొని ఎదురు చూస్తున్నారని,ప్రభుత్వ హామీ ప్రకారం పెన్షన్ పెంచి నూతన పెన్షన్లు కూడా ఇవ్వాలని అన్నారు.గ్రామంలో వివిధ వార్డులలో ఇంకా మురికి కాలువలు,వీధి లైట్లు,సిసి రోడ్ల సమస్య ఉన్నదని,అన్ని వార్డులలో రోడ్ల నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చీమల కొండూరు నుండి మస్తానపల్లికి,చొల్లేరుకు బీటీ రోడ్ల నిర్మాణం చేయాలని అన్నారు.ఇంకా ప్రభుత్వము భూమిలేని పేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము,గ్యాస్ సబ్సిడీ,మహిళా రుణాలు ఇచ్చి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బోడ అంజనేయులు, సభ్యులు రాగుల పోషయ్య, కిష్టయ్య, గ్రామ ప్రజలు రచ్చ ఆంజనేయులు, గోపాల్, మోలుగు రాములు,కూనూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కొరతపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వైఫల్యం:

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ .

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26**



సన్న వడ్లను రైతులు అమ్మి 2 నెలలు ఐన నేటికి 500 బోనస్ డబ్బులు కాంగ్రెస్ ప్రభుత్వం వేయకపోవడంపై కాంగ్రెస్ బోగస్ మాటలకు నిదర్శనం రాష్ట్రంలో యూరియా కొరత తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం.ఈరోజు కల్వకుర్తి పట్టణంలోని స్థానిక తెలంగాణ జాగృతి కార్యాలం ముందు తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన పూర్తిస్థాయిలో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు తీవ్రస్థాయిలో ఇక్కట్లను ఎదుర్కొంటుంటే, తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కారు చోద్యం చూస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైన నెట్టే ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలోని రైతాంగాన్ని మరియు రైతులని మోసం చేస్తూ రైతు వ్యతిరేక విధానాలు నడుపుతున్నటువంటి రేవంత్ సర్కార్ ఇక నైనా రాష్ట్రంలోని యూరియా కొరతను తీర్చాలని గణేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎరువుల కొరత పైన ముందు చూపు లేకపోవడం వ్యవసాయ రంగంపై అవగాహన లేకపోవ

# అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా

- ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్ట్.26**

మహబూబాబాద్, జిల్లా లో ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్‌గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ ( టిఎల్ఎం)ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్





పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ ( టిఎల్ఎం )ను పరిశీలించారు. ఈ టిఎల్ఎం మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్‌ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్భనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి కి మహర్ష గ్రూపు కస్టమర్లకు ఫీల్డ్ మిత్రులకు మహర్ష గ్రూపు సీఈఓ జీవి మహర్ష శుభాకాంక్షలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26**

మహబూబాబాద్ జిల్లాలో వినాయక చవితి సందర్భంగా మహర్ష గ్రూపు కస్టమర్లకు ఫీల్డ్ మిత్రులకు మహర్ష గ్రూపు సీఈఓ జీవి మహర్ష శు భాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి %-% జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా.. ఎంతో భక్తి శ్రద్ధలతో గణనాథుడ్ని హిందువులు ఆరాధిస్తారని అన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక





విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను ఈ పండుగ మనకు నేర్పుతుందని చెప్పారు. ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ.. శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా, ఆనందంతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా.. వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ, మీరు తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖశాంతులతో జీవించేలా, ఆ ఏకదంతుని దీవెనలు అందాలని మాహర్ష గ్రూప్ డైరెక్టర్ చిన్నా ప్రార్థించారు.౦

# ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేయాలి

- . పాత మెయిన్ రోడ్డులో గుంతలు పడ్డ రోడ్డును మరమత్తు చేయాలి
- ఇంటి ఆస్తి పన్ను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.26) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు కేటాయించి,ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నిరసన తెలియజేసి,సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి జాకీర్ కు సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామసభ ద్వారా దరఖాస్తు




చేసుకున్న వారిలో ఇంటి స్థలం లేని పేదలు సుమారు 150 మంది ఉన్నట్టుగా తేలిందని,వారికి స్థలాలు కేటాయించి వెంటనే ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని అన్నారు.పాత మెయిన్ రోడ్ లో గుంతలు పడ్డ రోడ్డును,రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వెళ్లే రోడ్డును వెంటనే మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు.ఇళ్లు నిర్మాణం చేసుకొని ఇంటి ఆస్తి పన్ను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న సంబంధిత అధికారుల పైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు.తక్షణమే అట్టి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,పట్టణ నాయకులు కే శ్రీనివాస్ రెడ్డి,ఓవల్దాస్ హరికృష్ణ, పంజాల జంగయ్య, లోకదాస్ పవన్,బండారి భగత్,ఎస్కే జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసిన మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామానికి చెందిన యువకులు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనడానికి వెళ్తున్న చిల్వకోడూరు గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్ వాలీబాల్ క్రీడలకు సంబంధించిన టీ షేట్స్,వాలీబాల్ వాలీబాల్ నెట్ నీ స్పాన్సర్ చేసి నేడు గొల్లపెల్లి మండల ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో యువకులకు వాలీబాల్ కిట్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గుండి బుజ్జన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజయ్య పాక్స్ డైరెక్టర్ సికినికాంతం నాగయ్య నక్క కొమురయ్య ,చొప్పదండి చంద్రయ్య ఎస్.కె ఫక్రుద్దీన్ గడ్డి కొమరయ్య అల్లాడి వేణు ఏదుల గంగయ్య గుండి శేఖర్ తాంద్ర స్వామి నక్క సతీష్ తోట్ల సురేష్ భూసారపు వెంకటేష్ ముద్దం సాయికుమార్ ఎండి నిజాముద్దీన్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు ఇలాంటి క్రీడలలో పాల్గొనాలని ఇతర వ్యసనాలకు అలవాటు పడకూడదని సూచించారు.

# విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జన సముద్రం న్యూస్ : ఆగస్టు 26 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు





తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.26) జనసముద్రం న్యూస్





బీబీనగర్ మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి హెచ్ఎండి నిధులతో సీసీ రోడ్డు,అండర్ డ్రైనేజీ పనులు శంకుస్థాపన చేసి,ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ప్రారంభించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.మక్త అనంతారం గ్రామంలో పర్యటించి హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయలతో మరియు ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.నెమరగోముల మీది తండా,కింది తండా కలిపి 20 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో,జమీలాపేట 40 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షల రూపాయలతో,పిహెచ్సి బ్యాలెన్స్ వర్క్ 8 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.జియాపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో,జియా పల్లి తండాలో 20 లక్షల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి,సంధిగారి బసవయ్య బండారి ఆగమయ్య గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,యువజన నాయకులు వాసుదేవ రెడ్డి,నిఖిల్ రెడ్డి,ఉప్పలంచి శ్రీకాంత్,మరియు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# సంప్రదాయ బద్దంగా వినాయకచవితి ని జరుపుకోండి,

- మట్టి వినాయకుల పూజ అత్యంత శ్రేష్టం,
- భక్తి పాటలు, దేశభక్తి గీతాలాపన మంచి సంప్రదాయం,
- విద్యుశ్చక్తితో జాగ్రత్తగా ఉండండి,
- ఉత్సవాల ఆద్యుడు బాలగంగాధర తిలక్ ఫొటోలు పెట్టండి,
- వినాయకచవితి ఉత్సవాలు దేశ ఐక్యతను చాటాలి.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
- శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మన సంస్కృతీ సంప్రదాయాల ప్రకారం వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. మంగళవారంనాడు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు బాలగంగాధర తిలక్ చిత్రపఠాన్ని అందించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ హిందూమత సంప్రదయం ప్రకారం భాద్రపద మాసంలో వచ్చే తొలి పండుగ వినాయకచవితి అని అన్నాడు. విఘ్నాలు హరించే విఘ్నేశ్వరుని జన్మదినమే ఈ గణేష్ చతుర్ధశి పండుగ అని పేర్కొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో చేసే నవరాత్రులు దేశ ఐక్యతను చాటాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్యోద్య కాలంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమకారులకు వేదికగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయని అన్నాడు. వినాయకచవితి ఉత్సవాల ఆద్యుడు జాతీయవాది బాలగంగాధర తిలక్ చిత్రపఠాన్ని మండపాల్లో పెట్టాలన్నారు. తద్వారా ఆమహనీయుని త్యాగాన్ని స్మరించుకోవాలని కోరారు. దైవభక్తి మనిషిలోని మాలిణ్యాన్ని, దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తాయని అన్నాడు. ఉత్సవం జరిగినన్ని రోజులూ విద్యుశ్చక్తితో జాగ్రత్తగా మసలుకోవాలన్నాడు. సాధ్యమైనంత వరకూ మట్టి వినాయకులనే పూజించి ఆవిగ్నేశ్వరుని ఆశీర్వాదాలు అందుకోవాలన్నాడు. యువత అవలక్షణాలకు లోనుకాకుండా పాశ్చాత్య సంగీతం, డాన్సులకు దూరంగా ఉండాలన్నాడు. రామాయణ, మహాభారత ప్రాశస్త్యం,భరత నాట్యం, కూచిపూడి నృత్యం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దేశభక్తి గీతాలాపన మంచి సంప్రదాయం అని అన్నారు. పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. చరిత్రలోనే మొదటిసారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తును అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మానుకోట ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూడి సతీష్, గంగాదరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# మట్టి గణపతులతోనే పర్యావరణానికి మేలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)




250 మట్టి గణపతులను పంపిణి చేసిన చేతన సంస్థ జిల్లా సంక్షేమ అధికారి నరేష్ జగిత్యాల, మట్టి వినాయక విగ్రహాలతోనే పర్యావరణానికి ఎంతో మేలు అని, చేతన స్వచ్ఛంద సంస్థ ప్రజలకు ఉచితంగా వినాయక విగ్రహాల పంపిణి శుభపరిణామమని జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ అన్నారు. మంగళవారం చేతన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణి కార్యకమానికి నరేష్ ముఖ్య అతిధిగా హాజరై 250 మట్టి గణపతులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైనవి మట్టి గణపతులని అన్నారు. దేశంలో అత్యధిక వైభవంగా జరిగే పండుగలలో వినాయక చవితి ఒకటన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతిష్టించే వినాయక విగ్రహాలు ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ తో తయారు చేసినవి కావడంతో నిమజ్జనం చేసినా నీళ్లలో కరిగిపోక పర్యావరణానికి ముప్పుగా మారుతున్నాయన్నారు. నేపథ్యంలో ప్రతి ఒక్కరు మట్టి గణపతులను ప్రతిషించేందుకు పునుకోవాలని అప్పుడే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతామని నరేష్ అన్నారు. అనంతరం అసంస్థ అధ్యక్షులు కోట శివకుమార్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని నిర్మాణం కోసమే దాతల సహకారంతో మట్టి గణపతుల పంపిణి కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమం లో సంస్థ సభ్యులు రాజ్ కుమార్ తోపాటు పలువురు ఉన్నారు.

# నగర సమస్యల పరిష్కారమే ధ్యేయం..

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 26



కరీంనగర్ లోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధికి కంకణం కట్టుకున్నానని అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని తెలిపారు. నేనున్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం అహ్మద్ పురా, హుస్సేన్ పుర, విజయపురి కాలనీ, సిటిజన్ కాలనీ, రాజీవ్ చౌమాన్ తదితరుల ప్రాంతాల్లో రాజేందర్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు స్థానిక ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను రాజేందర్ రావు దృష్టికి తీసుకొచ్చారు. కరీంనగర్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డిని కలిసి కరీంనగర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. రాష్ట్రంలోనే కరీంనగర్ ను అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చెప్పారని అందుకోసం నిధులు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దశలవారీగా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతు న్నామని రాజేందర్రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కష్టసుఖాల్లో తోడునీడగా ఆత్మీయుడిగా మెదులుతానని పేర్కొన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావచ్చు అని వాటిని అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 27



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. మంగళవారం నాడు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు.. ఉపయోగించుకున్నారని.. కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు మరియు జంతువులు వ్యర్థాలతో. అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు . తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో. కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఈ ఈ రమేష్.. డి ఈ శంకర్... అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు అధైర్య పడకండి

- రాజకీయ నాయకుల ఉచ్చులో చిక్కకండి
- రైతులకు సరిపడా యూరియా ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఈనెల 28 కల్లా మహబూబాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా అందిస్తాం.... ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26

మహబూబాబాద్ నియోజకవర్గానికి సరిపడా యూరియా అందిస్తాం.... ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ తెలంగాణ రైతులకు గత 70 ఏళ్లుగా యూరియను కొరత లేకుండా అందించిన కాంగ్రెస్ పార్టీ పై గత పదిహేళ్లుగా పాలించిన బిఆర్ఎస్ పార్టీ విమర్శలు చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందనీ మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్య మురళి నాయక్ ధ్వజమెత్తారు. ప్రతి రైతుకు యూరియా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు..కేంద్రం మెడలు వంచి అయిన యూరియా తీసుకొస్తానని అన్నారు... బుధవారం ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని,మరియు అగ్రికల్చర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్ రావు ను కలిసినా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ నియోజకవర్గం లో యూరియా కొరత చాలా ఉందని రైతులు బాగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు... దీంతో దానికి స్పందించిన ప్రభుత ఉన్నత అధికారులు



మరియు ప్రభుత్వ సలహాదారుడు చర్చించి ఈ నెల 28వ తేదీ నాటికి మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా సరిపడ అందుతుందని ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ కి హామీ ఇచ్చారు.. రైతులు అధైర్య పడవద్దు రాజకీయ నాయకుల ఉచ్చులో పడకుండ ఉండాలి.ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అన్నారు

# అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన హైడ్రా

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.26) జనసముద్రం న్యూస్





పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సాతాల్ అలిగూడ సర్వేనెంబర్ 715 లో రెండు ఎకరాల భూమిలో 40 ప్లాట్లు వెంచర్ వేశారు.దానిలో పవన్ కళ్యాణ్ 178,శంకర్ 173,దేవరాజు 179 ప్లాట్ల నంబరులో కొనుగోలు చేశారు.ఎవరైతే ప్లాట్లు అమ్మిన వ్యక్తి నక్క నరసింహ ప్లాట్ల యజమానులను రోడ్డు కబ్జా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.దీనిపై హైడ్రా ను సంప్రదించగా మంగళవారం రోజు ఉదయం హైడ్రా ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైడ్రా బృందం వచ్చి అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను 20 ఫీట్ల రోడ్డును క్లియర్ చేసి కూల్చివేసి రోడ్డును బాధితులకు అప్పజెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నలిని,పవన్ కళ్యాణ్, శంకర్, దేవరాజు, నరహరి, వెంకట పటేల్, లక్ష్మణ పటేల్, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పది రోజులుగా కాలేజీకి తాళం

- తొమ్మిది మంది ఉపాధ్యాయులకు గాను ఉన్నది ముగ్గురే
- టాయిలెట్స్,మంచినీటి వసతి సరిగ్గా లేవు
- కోతుల బెడద ఉన్న పట్టించుకోని యాజమాన్యం
- తాళం వేసిఉన్న కాలేజీ ముందు పది రోజులుగా పడిగాపులు కాస్తున్నాం:- విద్యార్థులు
- శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ధర్నా
- కాలేజ్ ను సీల్ చేయాలి - ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బల్ముల ప్రేమ్ కుమార్,డివిజన్ అధ్యక్షుడు సురిగిరి వినయ్ డిమాండ్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 26: డిండి :-**
శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ చదువుతున్న ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు కళాశాల




ప్రిన్సిపాల్ విద్యార్థుల జీవితాల పట్ల నిర్లక్ష్య వైఖరి పై కాలేజీ ఎదుట సోమవారం ఏఐఎస్ఎఫ్ నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డివిజన్ అధ్యక్షుడు సురిగి వినయ్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు బల్ముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు ఆరోపించారు.కళాశాల యాజమాన్యం గతవారం రోజుల నుంచి విద్యార్థులు తాళం వేసిఉన్న కళాశాలకు వస్తున్నసరే,కళాశాల గేటుకు తాళం వేసి ఉండడంతో, వచ్చిన విద్యార్థులు వేచిచూసి వెనుతిరిగి వెళ్ళిపోతున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కళాశాలలో స్కాలర్షిప్స్ రాలేదని విద్యార్థులను ఇబ్బంది పెడుతూ,విద్యార్థుల పట్ల యాజమాన్యం దురుసుగా ప్రవర్తిస్తు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు.కళాశాలలో మూడు కోర్సులకు గాను 9 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కళాశాలలో కేవలం ముగ్గురికి మాత్రమే పరిమితం చేస్తూ విద్యార్థులకు అరకొరగా విద్యను బోధిస్తున్నట్లు వారు మండిపడ్డారు.తన ఇష్టానుసారంగా నడుచుకుంటున్న ప్రిన్సిపాల్, సమయపాలన పాటించని ఉపాధ్యాయులు కళాశాలకు వచ్చి విద్యార్థులకు పాఠాలు బోధించకుండా వెళ్ళిపోతున్నారని తెలియజేశారు.విద్యార్థులు అడుగుతే వాళ్లని తిట్టడం, విద్యార్థులు భయపడే విధంగా ప్రవర్తిస్తున్న తీరు,కళాశాలలో మంచినీటి సౌకర్యం లేకుండా, టాయిలెట్ల సమస్య విపరీతంగా పెరిగిపోవడం జరిగిందన్నారు.కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి నెల నెల జీతాలు వేయకుండా ఒక్కొక్కరికి లక్ష నుంచి లక్షన్నర వరకు బకాయిలు పెడుతూ ఉన్న వర్కర్స్ ని కూడా ఇబ్బంది పెట్టడం జరుగుతుందన్నారు.తక్షణమే ఉన్నత విద్య అధికారులు, కలెక్టర్ స్పందించి విద్యార్థుల జీవితాలు క్రమపద్ధతిలో పెట్టే విధంగా కృషి చేయాలని కోరారు.లేని క్రమంలో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే మాత్రం ఊరుకునే ప్రసక్తేలేదని తేల్చిచెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కళాశాల విద్యార్థులు కళ్యాణ్,పవన్ రాజు, సాయి, శిల్పా, శిరీష శివాని తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన అదనపు కలెక్టర్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



భువనగిరి పట్టణంలోని వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయకుని మాత్రమే పూజించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం మట్టి వినాయక ప్రతిమలను భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఏ భాస్కర్ రావు చేతుల మీదుగా వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై కంకణబద్దులు కావాలని అందరు కూడా మట్టి విగ్రహాలు స్థాపించి, వాటినే పూజించాలని పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీ అవైస్ చిస్తీ మున్సిపల్ కమిషనర్ శ్రీ జి. రామలింగం అధికారులు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మట్టి వినాయకులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



ఐవిఎఫ్ ఇంటర్నేషనల్ వైశ్యఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో మట్టి విగ్రహాల పంపిణీ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారు విచ్చేసి విగ్రహాలను పంపిణీ చేశారు తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య మరియు కుక్కుటపు చంద్రశేఖర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి కాలుష్య రహిత జిల్లాగా ఉంచాలని ప్రజలందరినీ కోరినారు ఇటి కార్యక్రమంలో ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ ట్రెజరర్ జంగాల హనుమంత్ యాదగిరిగుట్ట హైవే పట్టణ అధ్యక్షుడు లెక్కలపల్లి శ్రీనివాస్ ఐ వి ఎఫ్ నాయకుడు బెజ్జాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి.

- అంగన్వాడి టీచర్ విజయ.

**జనసముద్రం న్యూస్ 27 ఆగస్ట్ 2025**
**ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో వినాయక చవితి పండుగను పిల్లలతో చూపిస్తూ అంగన్వాడి టీచర్ విజయ మాట్లాడుతూ భారతీయులకు అతి ముఖ్యమైన పండుగలలో వినాయక చవితి ఒకటిగా పూర్వకాలం నుండి వస్తున్నదని తెలియజేస్తూ పార్వతీ పరమేశ్వరులకు పుత్రుడు అయినటువంటి విఘ్నేశ్వరుని పుట్టినరోజును వినాయక చవితి అని అంటారని వినాయక చతుర్థి రోజున మండపంలో ప్రతిష్ట చేసి నవరాత్రులు పూజా కార్యక్రమాలు వ్రత క్రతువులు భక్తిశ్రద్ధలతో చేసి పదవరోజు



నిమజ్జనం చేస్తారని గణాధిపతి అయినటువంటి విఘ్నేశ్వర పూజ అన్ని దైవ పూజా కార్యక్రమంలో ప్రథమంగా చేయడం విధిగా ఉన్నదని విగ్నేశ్వరుడు విద్య బుద్ధి ప్రసాదిస్తాడని ఎటువంటి ఆపదలో ఉన్న రక్షిస్తాడని ఈ యొక్క వినాయక చతుర్థి కార్యక్రమాన్ని చేయడం ఆనవాయితీగా వస్తున్నదని వినాయకుని



నైవేద్యంగా ఉండ్రాళ్ళు కుడుములు తీపి పదార్థాలు పులిహోర పలు ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి భక్త శ్రద్ధలతో పూజిస్తారని వినాయక విగ్రహాలను మట్టితో చేసినవే వాడాలని పర్యావరణానికి ఎటువంటి హాని కలిగించకుండా ఉండేందుకు దోహదపడతాయని తెలియజేస్తూ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంబాల జమున,రూప,జ్యోతి,లావణ్య నవనీత,సుమలత, ఆయా,పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వసూళ్లకు పాల్పడిన రికార్డు అసిస్టెంట్ సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



వసూళ్లకు పాల్పడిన రికార్డు అసిస్టెంట్ సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు... మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న రికార్డు అసిస్టెంట్ చరణ్ రాజ్ కలెక్టర్ హనుమంతరావు సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్డీవో మండల కార్యాలయాన్ని సందర్శించి, బాధితుల వాంగ్మూలాలు సేకరించారు. పూర్తి నివేదికను కలెక్టర్ సమర్పించారు. ఆ నివేదిక పరిశీలన అనంతరం చరణ్ రాజ్ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు నిర్ధారించి ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా పసునూటి కుమారస్వామి ఏకగ్రీవం

**జనసముద్రం న్యూస్ ఆగస్టు26**





SAMACHARA HAKKU CHATTAM SADHANA COMMITTEE
Dr. Chanti Mudhiraj
Founder & National Chairman
Dear PASUNOOTI KUMARASWAMY,
I am hereby pleased to appoint you as Co - Ordinator, Hanumakonda District, Samachara Hakku Chattam Sadhana Committee with immediate effect.
(Dr. Chanti Mudhiraj)
Founder & National Chairman
Shri Pasunooti Kumaraswamy,
Co - Ordinator
Samachara Hakku Chattam Sadhana Committee.

సమా?చార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు, కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన పసునూటి కుమారస్వామి ని హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా ఏకగ్రీవంగా నియమించారు.ఈ కమిటీ, ఆర్.టి.ఐ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో, ముఖ్యంగా శివ శక్తి మరియు అసూ శక్తి రంగాల్లో ఉన్న కుటుంబ సమస్యలను పరిష్కరించడంలో, కృషి చేస్తుంది.తన నియామకం సందర్భంగా పసునూటి కుమారస్వామి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం కమిటీ విధానాలను పటిష్టం చేయడం, ప్రజలకు సేవలు అందించడంలో నా పూర్తి సేవను అంకితం చేస్తాను అని పేర్కొన్నారు.అదేవిధంగా, డా. చంటి ముదిరాజ్ (జాతీయ అధ్యక్షుడు), మల్లం వెంకటేశం (జాతీయ ప్రధాన కార్యదర్శి), శ్రీమతి సురా స్రవంతి (రాష్ట్ర అధ్యక్షురాలు), కొంగంటి రాజ్ కుమార్ (హనుమకొండ జిల్లా కార్యదర్శి) కు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థి కి నిరుపేద కుటుంబానికి చెందిన భావన కృతి లాప్టాప్ అందజేదిన తడక రమేష్...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

.భువనగిరి పట్టణంలోనీ సిరికొండ భువనకృతి. తండ్రి. సిరికొండ కిరణ్ కుమార్ వారిదినిరుపేద కుటుంబం పదవ తరగతి వరకు గంజ్ హై స్కూల్ లో చదివి టాపర్ నిలిచింది. ఇంటర్మీడియట్ ట్రైమ్స్ కాలేజీలో చదివి.1000/956. మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తెచ్చింది. ఇప్పటివరకు చదువును కొనసాగించింది.తన పేదరికం వల్ల చదువును ఆపేయాలనుకున్నది . ఇట్టి విషయాన్ని భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి గారికి తెలిసింది. ఆ అమ్మాయిని



పిలిపించి విషయాన్ని తెలుసుకొని అమ్మాయి చదువుకోవాలంటే నాకు ముఖ్యంగా ల్యాప్టాప్ అవసరం ఉన్నది అది కొనాలంటే మా దగ్గర ఆర్థిక ఇబ్బందికరంగా కారణంగా చదువు మానేయలనుకున్నాను. ఈ విషయాన్ని గమనించిన పట్టణ అధ్యక్షులు ఆలోచించేసి చేతనైన సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ అమ్మాయికి న్యాయం చేయగలరని ఆలోచించి పేదల పెన్నిధి . నిరుపేదల ఆశాజ్యోతి తడక రమేష్ గారికి ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు తడక రమేష్ వెంటనే స్పందించి తన వంతు సాయంగా దాన గుణాన్ని నిరూపించుకొని లాప్టాప్ అందజేశారు ఈ విషయాన్ని సిరికొండ భువన కృతి నా చదువుకు సహకరిస్తున్న తడక రమేష్ నన్ను అర్థం చేసుకున్న పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్ లక్ష్మణ్. కొంగరి రవీందర్ . అమృతం ఆంజనేయులు బింగి రాములు. వంగరి లక్ష్మీనారాయణ. అమృతం సోమయ్య. ఎలిమినేటీ కుమార్. పాల్గొన్నారు.

# దివిస్ లాబరేటరీ బీజింగ్ పౌడర్ సున్నం బస్తాలు అందజేత...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**




జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దీవిస్ లెబోరేటరిస్ లిమిటెడ్” రూ.4,65,000/- విలువగల 685 బ్లీచింగ్ పౌడర్, 685 సున్నం బస్తాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావుకు అందజేయడం జరిగింది. అదనపు కలెక్టర్ మాట్లాడు తూ భువనగిరి జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం పనులకు గాను దివిస్ సంస్థ ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలోని మురికి కాలువలో నీరు నిల్వ ఉండే ప్రదేశాల బ్లీచింగ్ చల్లడం వలన దోమలను అరికట్టవచ్చు. గ్రామపంచాయతీ అధికారులందరూ ప్రతి గ్రామపంచాయతీలో బ్లీచింగ్ బ్యాగులును తీసుకొని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఇంచార్జి విష్ణువర్ధన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ ప్రసాద్, డిపిఎల్ఓ శ్రీకాంత్ రెడ్డి దివిస్(ప్రతినిధి లైజన్ ఆఫీసర్ బి. కిషోర్ కుమార్ పాల్గొన్నారు..

# మట్టి వినాయకులు పంపిణీ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో స్థానిక కెనరా బ్యాంక్ ముందు వినాయక చవితి సందర్భంగా వినాయక మట్టి విగ్రహాలను ఉచిత పంపిణి కార్యక్రమం ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా తునికల శాఖ కొలతల అధికారి కందగట్ల వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ఇట్టి కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేశ్, ప్రధాన కార్యదర్శి బచ్చు రమేష్,కోశాధికారి జంగాల హనుమంతరావు, జోన్ చైర్మన్ ఆకుల



రమేష్, క్లబ్ మాజి అధ్యక్షులు, మంచాల ఋషికేష్, చందా మహేందర్ గుప్తా, మంచికంటి రవికుమార్, పసుపునూరి మనోహర్,నూనె వెంకటేశ్వర్లు, మార్త వెంకటేష్, పాలకూర్తి వేణుమాధవ్, చీకటిమల్ల రాములు,కోడితాల నవీన్,పులిగిల్లా సోమచంద్ర గుప్తా,డోగిపర్తి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి..

● రానున్న రెండు రోజులపాటు వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
● పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్అధికారులు మరింత చొరవ చూపాలి...
● పోలీస్ అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ , ఐపీఎస్.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 26**
మహబూబాబాద్ జిల్లా లో 28 తేదీ నుండి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపి ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని సమావేశ హాల్ నందు జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు చెందించిన పురోగతి నీ పరిశీలించారు. నేర సమీక్షా లో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. గంజాయి రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యా ల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలని, లాక్ వేయబడిన ఇండ్లను ముందు గా గుర్తించి నైట్ బీట్ లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. షీ టీం ద్వారా ఈవ్ టిజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని, సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితులకు హోల్డ్ చేసిన అమౌంట్ రిఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయా కేసులలో పెండింగ్ వారెంట్‌లను అమలు చేయాలని, సూచించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్ గార్లు, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ,మరియు ఇతర సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల్ లో యూరియా కోసం రైతుల ధర్నా.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



గొల్లపల్లి మండలంలో యూరియా కోసం రైతుల ధర్నా . కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ఎక్కడ చూసినా స్పష్టంగానే కనిపిస్తోంది గొల్లపల్లి మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమ పంటలకు అత్యవసరంగా కావాల్సిన ఎరువులు దొరకక రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నా చేయడం, నినాదాలు చేయడం జరిగింది. పంటలు ఎండిపోతున్నా, కష్టపడి వేసిన విత్తనాలు పాడైపోతున్నా రైతుల నినాదాలు వినిపించకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపుతోంది. రైతులు తెల్లవారుజామున నుంచే యూరియా కోసం క్యూల్లో నిలబడి బాధపడుతున్నారు. గంటల తరబడి లైన్లలో నిలబడి చివరికి ఎరువు దొరకక నిరాశతో తిరిగి వెళ్ళిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలను కాపాడే బాధ్యత ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ దృశ్యాలను చూసి కళు మూసుకుని ఉండటం రైతుల్లో ఆవేదన కలిగిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందే రైతులకు హామీలు ఇస్తూ, పంటలకు అవసరమైన ఎరువులు సమయానికి అందిస్తామని చెప్పింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపడం ప్రజల్లో ప్రశ్నలు రేపుతోంది. రైతులకు యూరియా అందజేయలేని ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పు తీసుకువస్తుంది? పంటలను కాపాడలేని పాలన, రైతుల భవిష్యత్తు చీకటిలో నెట్టేస్తున్న కాంగ్రెస్ పాలన, ఇది ప్రజల ఆకాంక్షలకు తగినదేనా? రైతుల కడుపు మంట, పంటల ఆవేదన కాంగ్రెస్ పాలనలో ఎవరికి కనిపించట్లేదు. ఎరువులు లేక పంటలు ఎండిపోతుంటే, రైతులు అల్లాడుతుంటే ఈ ప్రభుత్వానికి ఎందుకు నిద్రలేదనే ప్రశ్నే ఇప్పుడు ప్రతి పల్లెలో వినిపిస్తోంది. ఎరువులు సమయానికి అందించకపోవడం ఒక వైఫల్యం కాదు %–% అది రైతుపై చేసిన ద్రోహం. రైతు తన కష్టానికి ప్రతిఫలం ఆశిస్తూ పంట వేసుకుంటే, ప్రభుత్వం చేయాల్సింది రక్షణ. కానీ ఇక్కడ జరుగుతున్నది విరుద్ధం. అధికారులు నిర్లక్ష్యం చేస్తారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేస్తుంది %–% చివరికి బలి కావలసింది రైతే. పరిస్థితి కొనసాగితే రైతుల భవిష్యత్తు ఎలా ఉంటుంది? పంటలు కాపాడుకోలేక రైతు రుణభారంలో కూరుకుపోతే దానికి సమాధానం ఎవరు ఇస్తారు రైతు కోసం కదలని, రైతు కోసం చింతించని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు తప్పక నిలదీయాలి. రైతు కష్టానికి తోడు నిలబడకపోతే, ఆ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెమీద ఉండే అర్హత ఏమిటి?

# ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువును పరిశీలించిన పోలీస్ ఉన్నతాధికారులు

● గణపతి నిమర్జనానికి అన్ని వసతులు కల్పిస్తాం
● మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.26)**
ఘట్కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ గ్రామంలో ఉన్న లక్ష్మి నారాయణ చెరువును అదనపు డిసిపి వెంకటరమణ,ఏసీపీ చక్రపాణి తో కలిసి పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,సిఐ లు బాలస్వామి, రాజు, మునిసిపల్ కమిషనర్ రాజేష్,పోచారం కమిషనర్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు సందర్భంగా ఎదులాబాద్ లో ఉన్న లక్ష్మి నారాయణ చెరువు పరిశీలించి నిమర్జనం కోసం అన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం అని,నిమర్జన వాహనాలకు రోడ్డు మరియు విద్యుత్ దీపాలు,క్రెన్ లు,సిసి కెమెరాలు అన్ని వసతులు కల్పిస్తాం అని తెలుపుతూ వినాయక నిర్వాహకులు కూడా ఎంతో జాగ్రత్తగా స్వామి వారిని నిమజ్జనం చేయాలని, చెరువు సమీపంలో ఉన్న పోలీస్ వారికీ మునిసిపల్ కార్మికులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల కుమార్,కీసర ఆలయం డైరెక్టర్ అమర్,రాజేందర్,పోలీస్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో వాడవాడల మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

● కార్పొరేషన్ పరిధిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు
● మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ అధికారులకు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.26) జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:**
–శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి,ఇతర మునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని,కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# దుమ్ముగూడెంలో సమస్యలపై మండల అధికారులకుబీజేపీ వినతిపత్రం సమర్పణ

**జన సముద్రం న్యూస్ ఆగస్టు26 బ్యూరో చీఫ్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా**





భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక సమస్యలపై బీజేపీ నాయకులు దుమ్ముగూడెం ఎమ్మార్వో, ఎండిఓ లకు మండలంలోని సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా ఇసుక లారీల వలన పాడైన దుమ్ముగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని, ఇందిరమ్మ ఇళు పథకానికి నిధులు కేటాయించాలని, వర్షాకాలంలో పారిశుధ్య చర్యలు పూర్తి చేసి రోగాల వ్యాప్తి నివారించాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అవినీతిమయమైందనిప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతులకు రుణమాఫీ, మహిళల భృతి, విద్యార్థినులకు స్కూటీలు, పెన్షన్ల పెంపు వంటి ఏ హామీ అమలు కాలేదని విమర్శించారు. “ఓడ దాటేదాక ఓడ మల్లయ్య %–% ఓడ దాటాక బోడి మల్లయ్యలా పాలన సాగిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరపలేని చేతగాని ప్రభుత్వం ఇది” అని ఆయన మండిపడ్డారు. అలాగే కల్లబొల్లి వాగ్దానాలతో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గోదావరిలో కలిపారని గుర్తుచేసి, కేంద్రంలో మూడుసార్లు అధికారంలో ఉన్న, 18 రాష్ట్రాల్లో పాలన చేస్తున్న బీజేపీకి తెలంగాణలో ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుందనపు పవన్ కుమార్, మండల కార్యదర్శి దేగల సురేష్ బాబు, మండల ఉపాధ్యక్షుడు కోర్సా కామయ్య, మండల కార్యదర్శి పలికల రుక్మిణి, కుంజా బాలకృష్ణ, యువమోర్చా నాయకులు విగ్నేష్, పూనెం రాజారావు, శ్రీను, మైనార్టీ మోర్చా నాయకులు మహ్మద్, కోర్సా కామేష్, కొప్పుల కృష్ణారెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# శస్త్రలో ముందస్తు వినాయక చవితి వేడుకలు..

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఆగస్టు 26**



హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లీక్ స్కూల్ లో ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాగడి మట్టి తెచ్చి చక్కనైన గణపతి విగ్రహాలను తయారు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ వినాయక చవితి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒకటన్నారు. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారని, ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పండుగను జరుపుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా, మట్టి వినాయకుడి విగ్రహాలను తయారు చేసేలా అందరిని విద్యార్థులు ప్రోత్సహించాలన్నారు. ఇది పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. పిల్లలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ సేవా అధికారం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవా క్లినిక్ ప్రారంభం

● నల్గొండ సైనిక వెల్ఫేర్ కార్యాలయంలో ఉచిత న్యాయ సేవా క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా జడ్జి ఎం. నాగరాజు
● దేశ భద్రత కోసం సైనికులు చేసిన త్యాగం అమూల్యం





**జన సముద్రం న్యూస్ ఆగస్టు 26. నల్గొండ జిల్లా**
సైనికులు, మాజీ సైనికులు లేదా వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు వచ్చినా, వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు ఈ క్లినిక్ ప్రారంభం. ఈ క్లినిక్‌లో ప్రతి నెలా శనివారం ఒక న్యాయవాది మరియు వాలంటరీ న్యాయవాది జి. శ్రీనివాస్ చక్రవర్తి,పారా లీగల్ వాలంటీర్ శ్రీకాంత్ సేవలు అందించనున్నారు. సైనికులు, మాజీ సైనికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ క్లినిక్‌ను సందర్శించి తమ సమస్యలు వివరించి న్యాయ సలహాలు పొందవచ్చు అని అన్నారు కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ కార్యదర్శి పి. పురుషోత్తం రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కట్ట అనంత రెడ్డి, కార్యదర్శి మంద నాగేష్, కౌన్సిల్ మెంబర్ భీమర్జున్ రెడ్డి, సైనిక వెల్ఫేర్ అధికారి టి. వనజ, జిల్లా న్యాయ సేవా అధికారి సంస్థ సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో ముందస్తు వినాయక చవితి సంబరాలు...

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ఆగస్టు 26**



కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ లోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్లో మంగళవారం రోజున ఘనంగా ముందస్తు వినాయక చవితి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ప్రాంగణం గణపతి భజనలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడింది. విద్యార్థులు ప్రత్యేకంగా సిద్ధం చేసిన గణపతి నృత్యాలు, పాటలు, కవితా పఠనాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ: “వినాయక చవితి పండుగ భక్తి, ఐక్యత, పర్యావరణ పరిరక్షణ విలువలను నేర్పుతుంది. మట్టి గణపతులను వినియోగించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చు” అని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పర్యావరణ హిత గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మొత్తం స్కూల్ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

# మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పేరును భద్రాచలం పార్లమెంటు నియోజక వర్గంగా,

- ములుగు జిల్లా పేరు సమ్మక్క సారలమ్మ జిల్లా గా మార్పు చేయాలి.
- పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు విజ్ఞప్తి.

జనసముద్రం న్యూస్ ఆగస్టు 26
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



కోట్ల దిమంది హృదయ ములలో ఆరాధ్య దైవంగా విరాజిల్లుతూ దక్షిణ భారత దేశంలో మహోన్నత దక్షిణఅయోధ్య రామునిగాప్రజలచే భక్తిశ్రద్ధలతో పూజలుఅందుకునిరాముడు నడయాడిన భద్రాచలం పేరును పూర్వం లాగా పార్లమెంటు నియోజక వర్గానికి మానుకోటకు బదులుగా భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గంగా తిరిగి ప్రకటించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది బిజెపి జాతీయ లీగల్ సెల్ నేత పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.
కోట్ల మంది ప్రజలు గుండెలలో ఆరాధ్య దైవంగా విరాజిల్లుతూ పూజలు అందుకుంటూ ఆసియా ఖండంలో గొప్ప జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ పేరు ములుగు జిల్లా కు పెట్టాలని ఆయన కోరారు.
ప్రపంచ దేశాలలో భక్తులు కలిగి గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా నేషనల్ ఫెస్టివల్ గా ప్రకటించాలని పిట్టా శ్రీనివాసరెడ్డి వినతి పత్రం లు గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు కి, కేంద్ర మంత్రులు అమిత్ షాకి , జాతీయ బిజెపి అధ్యక్షులు శ్రీజే.పీ నడ్డా, కేంద్ర మం త్రులు శ్రీ కిషన్ రెడ్డి, శ్రీ బండి సంజయ్ , ముఖ్య మంత్రి శ్రీరేవంత్ రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా. సురేఖ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆఫ్ ఇండియా గారికి వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు.
భద్రాచలం చుట్టు పక్కల ఉన్న ఏపీ లోని గ్రామ పంచాయతీలుఎటపాక,పురుషోత్తపట్నం,పిచుకలపాడు , గుండాల తదితర 5 గ్రామ పంచాయతీలు కూడా తెలంగాణ రాష్ట్రంలో కలపాలని , భద్రాచలం దేవస్థానం భూముల వివాదం పరిష్కరించాలని రైతులకు , అధికారులకు మధ్య సంబంధించిన వివాదం పరిష్కరించాలని దాని కొరకు ఒక IAS అధికారి లేదా జిల్లా జడ్జి హోదా కలిగిన వారి ఆధ్వర్యంలో ఒక కమిటీ ను చట్ట ప్రకారం ఏర్పాటు చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతులకు, దేవస్థానం కు నష్టం జరుగ కుండా ఇరువైపులా ఆమోద యోగ్యం అయిన పరిష్కారం చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవస్థానం ఎండోమెంట్ కమిటీ వెంటనేఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారికి వినతి పత్రాలు పంపి నట్లు తెలిపారు.

# కారంపూడి లో జరిగే “స్త్రీ శక్తి” భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

జనసముద్రంన్యూస్,కారంపూడి, ఆగష్టు 26 :





సూపర్ సిక్స్ హామీల్లో కీలక పథకమైన స్త్రీ శక్తి పథకాన్ని విజయవంతంగా అమలు చేసి, మహిళా మణులందరికీ ఆర్థిక భరోసాను చేకూర్చిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలచే కారంపూడి మండల కేంద్రంలో ఈ నెల 29న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సభా ఏర్పాట్లును ఆయన పరిశీలించి, శ్రేణులకు తగు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మీడియాతో సూపర్ సిక్స్ హామీలన్నీ 90 శాతం అమలయ్యాయని, ఏడాది కాలంలోనే ప్రజలకు సంతృప్తికరమైన సంక్షేమాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందించిందని వివరించారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేసి, ఆడపడుచులఆర్థికప్రగతికి చేయూతనందిస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు.
అందుకుగాను మాచర్ల నియోజకవర్గ స్థాయిలో కారంపూడి మండల కేంద్రంలో మహిళచే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి, కృతజ్ఞతలు తెలిపేందుకు, కూటమి పార్టీల శ్రేణులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభకు పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పలువురు అతిరథ మహారథులు హాజరవుతారని ఆయన వెల్లడించారు. కావున ఈ సభకు నియోజకవర్గంలోని అన్నీ మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బొల్నేడి శ్రీనివాసరావు, నాగారపు రామకృష్ణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, బాణావత్ బాలు నాయక్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందంపేట మండలంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జనహిత మార్నింగ్ వాక్

- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తా.
- సంక్షేమ పథకాలకు ప్రజల్లో విశేష స్పందన.
- ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది.
- అవ్వా! నేను మీ కష్టం - సుఖం
- తెలుసుకుని పరిష్కారించడం కోసం వచ్చాను.
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రంన్యూస్, ఆగస్టు 26
నల్గొండ జిల్లా.చందంపేట





చందంపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పర్యటించి,గ్రామ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారించిన దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ జనహిత మార్నింగ్ వాక్ కార్యక్రమం దేవరకొండ ప్రజల గొంతుక.
ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామ సమస్యలు మరియు ప్రజల కష్టాలు తెలుసుకుంటూ వాటికి పరిష్కారం చూపించేందుకు తాను కట్టుబడి ఉన్నారన్నారు.
ప్రజలతో కలిసి నడవడం వారి సమస్యలను వినడం వాటికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని హామీ ఇచ్చారు.పలు వార్డులలో పర్యటిస్తూ నూతనంగా 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.రైతు రుణమాఫీ , రైతు భరోసా , రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలకు ప్రజల్లో మంచి స్పందన ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు,ఎన్ ఎస్ యు ఐ.నాయకులు, అన్నివిభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజానికై కృషి:: జిల్లా వైద్యధికారి డా. రవి రాథోడ్



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్ట్.26

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘ వారి సహకారం తో ప్రధానమంత్రి టీబి ముక్త్ భరత్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ పాల్గొని విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్షయ వ్యాధిగ్రస్థులకు పోషకాహార కిట్స్ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి రాథోడ్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషక ఆహార కిట్లు అందించి క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. క్రమం తప్పని మందులతో పాటుగా పోషకాహారం తీసుకుంటే టీబి వ్యాధిని జయించవచ్చునని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక, క్షయ వ్యాధి ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ తోట శ్రీనివాస్,టి జి జి ఆర్ ఏ అధ్యక్షులు మైస నాగయ్యకార్యదర్శివిసోమయ్య సభ్యులు వెంకటయ్య, జనార్ధన్, ఐ వి రమణయ్య, నారాయణ, టి అరుణ కుమారి, ఆర్ వెంకట్ రెడ్డి, రత్నమాచారి, ప్రవీణ్ కుమార్, యాదగిరి మరియు జనార్ధన్ క్షయ వ్యాధి సిబ్బంది మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఏ.సమీ.ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 26
నల్గొండ జిల్లా.దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని 13వ వార్డు, గణేష్ నగర్ కాలనీకి చెందిన.ఎం ఏ. సామీ గారు ఆనారోగ్యంతో బాధపడుతూ దేవరకొండ.సాయి వెంకటేశ్వర ఆసుపత్రిలో. చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని నేడు దేవరకొండ పట్టణంలోని సాయి వెంకటేశ్వర ఆసుపత్రికి చేరుకోని.ఎం ఏ.సమీ. ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనూస్, నాయకులు ఖాదీ,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ ఫ్లెక్సీ వివాదం రాజకీయ వాతావరణాన్ని మళ్లీ వేడెక్కించింది

## నిన్న నల్లగొండలో అంగరంగ వైభవంగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు.



జనసముద్రం న్యూస్ ఆగస్టు 26. నల్గొండ జిల్లా

జన్మదిన వేడుక సందర్భంగా నల్లగొండలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు.అదేరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ ప్రారంభించడానికి వచ్చిన మంత్రి.పట్టణమంతా టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఫ్లెక్సీలతో గులాబీమయం అవ్వటంతో అధికారులపై ఫైర్ అయిన ఫైర్ బ్రాండ్.ఫ్లెక్సీలతో పాటు కాంట్రాక్టర్ ఏర్పాటుచేసిన యాడ్ బోర్డులను కూడా తొలగించిన మున్సిపల్ శాఖ అధికారులు ఈ చర్య పై బిఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు

# 9వ జాతీయ స్థాయి జూనియర్ లగోరి ఛాంపియన్షిప్ తెలంగాణ పురుషులు మరియు మహిళా ఆటలో ద్వితీయ స్థానం

జనసముద్రం న్యూస్ ఆగస్టు26:







మహారాష్ట్ర రాష్ట్రంలో చిప్లను నగరంలో గత మూడు రోజులుగా ఆగస్టు 22,23,24 తేదీలో నడిచిన లగోరి ఆటల్లో దేశం మొత్తం 22 రాష్ట్రాలు పాల్గొనగా అందులో తెలంగాణ రాష్ట్రం నుండి పురుషుల విభాగం మరియుమహిళావిభాగం నుండి పాల్గొనడం జరిగింది.
స్త్రీ పురుషుల విభాగంలో జాతీయస్థాయిలో ద్వితీయ స్థానంలో గెలుపొందడం జరిగింది క్రీడాకారులకు ఎంకరేజ్ చేసిన వారిలో లితెలంగాణ రాష్ట్ర లగోరి అసోసియేషన్ కార్యదర్శి పి నవీన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర లగోరి అసోసియేషన్ హెడ్ కోచ్ రిష్ఫి ఎం విశాల్ కే సచిన్ మహిళా విభాగం నుండి మహిళా నవనీత ఉన్నారు.

# నోముల చంద్రమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



జనసముద్రం న్యూస్ ఆగస్టు 26 నల్గొండ జిల్లా. చందంపేట

చందంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ నోముల మల్లయ్య తల్లి నోముల చంద్రమ్మ కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని నేడు చందంపేట మండల కేంద్రంలో వారి నివాసం వద్ద వెళ్లి నోముల చంద్రమ్మ. కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు,ఎస్ ఎస్ యు ఐ.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 21 రకాల వినాయక చవితి పత్రి ప్రదర్శన

కొయ్యూరుజనసముద్రం న్యూస్,
జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 26



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మర్రిపాలెం నందు వినాయక చవితి పూజకు వినియోగించే 21 రకాల పత్రిలను వృక్షశాస్త్ర విభాగం ప్రదర్శించారు.”ఇకో క్లబ్”మరియు “ఎన్.ఎస్.ఎస్”ఆధ్వర్యంలో సెంకండ్ బీఎస్సీ విద్యార్థునులు వినాయక చవితి సందర్భంగా 21 రకాల పత్రుల కొమ్మలను సేకరించి మరియు మట్టి వినాయకునివిగ్రహములను కళాశాలలోప్రదర్శించారు.
ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ “పర్యావరణ హిత మట్టి వినాయకుడిని ప్రోతాహించాలని ఆమె పిలుపునిచ్చారు.వృక్షశాస్త్ర అధ్యాపకులు బి. కుమారి మాట్లాడుతూ పత్రుల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థునులకు తెలియజేశారు.త్రిమూర్తులు “శాప్ కోచ్ అనకాపల్లి హాజరయ్యి ప్రదర్శనని సందర్శించారు. విద్యార్థినుల తల్లిదండ్రులు కూడా సందర్శించి విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెటి మహాలక్ష్మీ, మరియు అధ్యాపకులు, మరియు అధ్యాపకేతర సిబ్బంది,మరియు విద్యార్థినులు, పాల్గొన్నారు

# మాట తప్పింది వైసీపీ ప్రభుత్వం-ఇచ్చిన మాట నిలబెట్టుకున్నది కూటమి ప్రభుత్వం.



కొయ్యూరుజనసముద్రం న్యూస్.జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 26

గత ప్రభుత్వ హయంలో ప్రజలను మోసం చేసింది ఎవరో అందరికి తెలుసునని కొయ్యూరు టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు.ఆయన మాట్లాడుతూ దొంగ హామీలతో వైసీపీ గెలిచిందని, అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలు ఇచ్చారని,ఇద్దరు పిల్లలు ఉంటే ఇద్దరికి అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒకరికే ఇచ్చి మోసం చేసిందని అన్నారు.పెంక్షన్ రూ 3వేలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతానని మాటమార్చరని,మెగా డిఎస్సి పేరుతో నిరుద్యోగులను మోసం చేసారని,ప్రతి యేట జాబ్ క్యాలండర్ విడుదల చేస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసారని,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో జరిగాయి తప్ప ఎవరికీ న్యాయం జరగలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పెంక్షన్ రూ 4వేలు ఇస్తున్నారని,ఎంత మంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని,స్త్రీ శక్తి పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులందరికి అన్నదాత సుఖీభవ,ఇలా ఎన్నో సంక్షేమ పథకాలుతో అభివృద్ధిలో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వంపై తప్పుడు నిందలు వేస్తే జనాలు చూస్తూ ఊరుకోరాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జు లోత సింహాచలం, భూదరాళ్ల పండు, బూత్ ఇంచార్జ్ పాంగి భీమరాజు పాల్గొన్నారు.

# ఫోన్ కొట్టు మొక్కలు పట్టు కార్యక్రమానికి విశేషా స్పందన

- అమ్మ పేరుతో మొక్కల పంపిణీ.
- పర్యావరణ జాతీయ అవార్డు గ్రహీత దైద హర్షిత్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 26




మహబూబాబాద్ పట్టణంలో ఇందిరానగర్ కాలానీకి చెందిన కొండపాకల జగన్ కు ఫోన్ కొట్టు కింది మొక్కలు పట్టు లో భాగంగా ఫోన్ చేసి మొక్కలు కావాలి అని అడిగిన వెంటనే మా ఇంటికి వచ్చిన జగన్ కు మందరం.గులాబి మొక్కలు ఇచ్చాము. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ.....పర్యావరణ పరిరక్షణ కోసం అందరు కలిసి కట్టుగా ఏదో ఒక సందర్భంలో మనకు జన్మనిచ్చిన అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.అమ్మ మనకు జన్మనిస్తే చెట్టు గాలిని ఇచ్చి మన ఆరోగ్యాన్ని కాపాడుతుందాని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దైద హర్షిత. హర్షిక లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే నిజమైన అభివృద్ధి. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.

దామరచర్ల మండలం.ఆగస్టు 27.(జనసముద్రం న్యూస్):



నాణ్యమైన విద్యను అందించడమే నిజమైన అభివృద్ధి అని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు,మండల కేంద్రంలో 2 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల అదనపు భవన సముదాయమును శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు,అనంతరం విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే గురుకులాలలో కాస్మోటిక్ ఛార్జీలు,మెస్ చార్జీలు పెంచారని అన్నారు,అలాగే రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ తీసుకొని వస్తున్నారని అదే విధంగా మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా ప్రతీ పేద విద్యార్థికి మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభుత్వ గురుకులాలకు, పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి తెలియజేశామని ప్రతీ ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడమే నిజమైన అభివృద్ధి అని ఒక విద్యార్థి చదువుకొని అభివృద్ధి చెందితే ఒక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని ప్రతీ విద్యార్థి మంచిగా చదువుకొని మిర్యాలగూడ నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల తహసిల్దార్,ఎంపిడిఓ, ఎంఇఓ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కవ్వంపల్లి కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జనసముద్రం న్యూస్ ఆగస్టు26

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్మానకొండూరుఎమ్మెల్యేకవ్వంపల్లిసత్యనారాయణ నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఇటీవల కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు రాజేశం అనుకోకుండా మరణించగా, ఈ నేపథ్యంలో మంత్రి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి కూడాబండిసంజయ్ తోపాటు ఉండి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26

కల్వకుర్తి మండల పరిధిలోని ముకురాల గ్రామంకి చెందిన ఈశ్వరయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈశ్వరయ్య కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.



కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ మాజీ మార్కెట్ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు మధు భగత్ సింగ్ శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ, నరేందర్ రెడ్డి జంగయ్య రేణయ్యపరుశరాములుపెద్దయ్యరాములుతదితరులున్నారు

# ప్లాస్టర్ అఫ్ పారిస్ వల్ల పర్యావరణానికి హాని జరుగుతుంది.. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26

కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని ఇండ్లలో గణపతిని పూజించేవారంతా మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని,రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు అదే మట్టితో చేసిన విగ్రహాలు అయితే వెంటనే రెండు లేదా మూడు గంటలలో కరగడం జరుగుతుంది.పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అని అన్నారు.

ప్రతి ఒక్కరు ఈ పండుగ రోజు మట్టి వినాయక విగ్రహాలు ఇంట్లో ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కొంత మేర కాపాడాలని కోరారు.మన పూర్వీకులు చెరువు మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి తిరిగి అదే చెరువులో నిమజ్జనం చేసేవారని,మన పండుగల్లోని పరమార్థం.మన ఆరోగ్యం,ప్రకృతిని కాపాడుకోవడమేనని తెలిపారు.

# మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గా కలివెల జ్యోతి ఏకగ్రీవం

జనసముద్రంన్యూస్,మాచర్ల ఆగస్టు 26



మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక గురజాల ఆర్డీవో మురళి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల్లో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా కలివెల జ్యోతిని వైస్ చైర్మన్ అభ్యర్థిగా ఎన్నుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఈ పదవి తనకు రావడానికి కృషిచేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, తోటి కౌన్సిల్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

నేను ఈ పదవిని సక్రమంగా నిర్వర్తిస్తానని మీ అందరికీ విలేకరుల సమావేశంలో తెలియజేస్తున్నానని అన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లా అండ్ ఆర్డర్ పై చేర్చ



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

పోలవరం నియోజకవర్గంలోని శాంతిభద్రతలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో చర్చించిన నియోజకవర్గంలోని పోలీసు అధికారులు.ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడడంలో తీసుకోవలసిన చర్యలు, రాబోయే పండుగలు, ప్రజా కార్యక్రమాల సందర్భంలో పోలీసులు చేపట్టవలసిన జాగ్రత్తలు, నేర నియంత్రణ చర్యలు తదితర విషయాలపై ఈరోజు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో నియోజకవర్గ డి.ఎస్.పి., సి.ఐలు, ఎస్ఐలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు భద్రంగా, నమ్మకంగా ఉండే విధంగా శాంతిభద్రతలు పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. చిన్న చిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా గ్రామస్థాయి వరకు పోలీసులు ప్రజలతో సమన్వయం కలిగి ఉండాలని, ముఖ్యంగా యువతలో మత్తు పదార్థాల వాడకాన్ని అరికట్టడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

అలాగే నేరాలు, చట్ట విరుద్ధ చర్యలు, అక్రమ రవాణా, జూదం, మద్యం అక్రమ రవాణా లాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో పోలవరం డి.ఎస్.పి. ఎం. వెంకటేశ్వరరావు,జీలుగుమిల్లి, సీఐ బి. వెంకటేశ్వరరావు, పోలవరం సీఐ బాల సురేష్ బాబు, కుకునూరు సిఐ రమేష్ బాబు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# జనసేన సీనియర్ నాయకులు కరాటం ఉమామహేశ్వరరావు (ఉమా) కి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు కరాటం ఉమామహేశ్వరరావు (ఉమా) జన్మదిన సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూల బొకే అందజేసి, ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "ఉమామహేశ్వరరావుమాపార్టీకివెన్నెముకలాంటివారు. పార్టీ స్థాపన దశల నుంచే అహర్నిశలు కృషి



చేస్తూ, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటున్నారు.

ఆయన అనుభవం, త్యాగం, అంకితభావం ప్రతి ఒక్క కార్యకర్తకు ఆదర్శం. ఉమా వంటి సీనియర్ నాయకులుఉండటమేమాబలం. ఆయన ఆశీర్వాదం, మార్గదర్శనం భవిష్యత్తులో కూడా మాకు దక్కాలని కోరుకుంటున్నాను" అన్నారు.

జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలపరిచే క్రమంలో ఉమామహేశ్వరరావు కృషిని గుర్తు చేస్తూ, ఎన్నో కష్టసుఖాలు ఎదురైనా పార్టీ పట్ల ఆయన చూపిన అచంచలమైన విశ్వాసం అందరికీ ప్రేరణ అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అభిప్రాయపడ్డారు.

# యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.. సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్.



దామరచర్ల మండలం.ఆగస్టు 26.(జనసముద్రం న్యూస్):

యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో భూములు ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం మొదటి విడతగా ఉద్యోగ నియామక పత్రాలు అందించడం హర్షనీయమని అలాగే మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులకు అలాగే పవర్ ప్లాంట్ రైల్వే లైన్ కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు,ఇట్టి విషయమై మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ కొరకు ప్రజాభిప్రాయ సేకరణ చేసినప్పుడు మండల వ్యాప్తంగా ఉన్న ప్రజల అభిప్రాయం సేకరించి ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పవర్ ప్లాంట్ లో విద్యుత్ కేంద్రం పూర్తి కావస్తున్న నేపథ్యంలో కేవలం భూములు ఇండ్లు కోల్పోయిన వారికే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ మండల పార్టీ తరపున కోరుతున్నామని పవర్ ప్లాంట్ లో ఐదు యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని సుమారు 30 వేల మంది శాశ్వత ఉద్యోగాలను నియమించే అవకాశం ఉన్నందున స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కచ్చితంగా కల్పించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో 325 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడం సంతోషకరమని అదేవిధంగా ప్రభుత్వం ఆలోచన చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు జమ్ముల కోటయ్య,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు భాగం శేషయ్య,కొమ్ము రాజేష్,సుద్దబోయిన రాములు,రామ్మూర్తి వర్మ,సాయి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ప్రాముఖ్యత. ఔషధ ప్రాముఖ్యత ఆయుర్వేదం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

(జనసముద్రం న్యూస్ )(రాజుపాలెం )

గణపతి అనగా పృద్వి తత్వము ఈ పృథ్వి లో లభించిన ముఖ్యమైన ఔషధాలను సేకరించి మంత్రోచ్చారణతో గణపతి పూజించడం వలన మానవులకు మంచి ఆరోగ్యం మానసిక ఉల్లాసం కలుగుతాయి గణపతి పూజా కార్యక్రమంలో అతి ముఖ్యమైన ఘట్టం ఇది.. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన 21 ద్రవ్యములు ఉత్తమమైన ఔషధ గుణాలు కలిగి ఉంటాయి వాటిని తాకడం వలన లేదా సేకరించడం వల్ల లేదా వాటికి యుక్తంగా వాడడం వల్ల మానవులకు కలిగే ఎన్నో రుగ్మతలు వ్యాధులు తగ్గడానికి అవకాశం ఉన్నది

. మాచీ పత్రం (దవనం) వివిధ చర్మవ్యాధులు వాత సంబంధ రోగాలు తగ్గిస్తుంది ఉత్తేజం కలిగిస్తుంది

. బృహతీ పత్రం( వాకుడు.) శ్వాస సంబంధ వ్యాధులు దగ్గు మలబద్ధకం లను నివారిస్తుంది మరియు సూతికా వ్యాధులలో ఉపయుక్తం.

. బిల్వపత్రం( మారేడు) ఉదర సంబంధ వ్యాధులు అతిసారము గ్రహాని గ్రహాన్ని నివారిస్తుంది మరియు నీరును శుద్ధిచేస్తుంది

దూర్వా పత్రం( గరిక) రక్తసంబంధం వ్యాధులు రక్తం గడ్డ కట్టడానికి మరియు రక్తవృద్ధికి రక్తం శుద్ధి చేయడానికి ఉపకరిస్తుంది చర్మ వ్యాధులను పోగొడుతుంది కాలేయానికి హితము.

దత్తూర పత్రం.( ఉమ్మెత్త.) శ్వాస రోగాలు కీళ్ళ వ్యాధులను చర్మ సంబంధ వ్యాధులను వెంట్రుకలు రాలకుండా చేయడంలోనూ ఉదరసంబంధ వ్యాధులను బాగా పనిచేస్తుంది.

. బదరీ పత్రం.( రేగు.) జీర్ణసంబంధ వ్యాధులు వ్రణాలు రక్ష రక్తశుద్ధికి వెంట్రుకలు వృద్ధి చెందడానికి సరిగా ఉండడానికి ఈ విధంగా ఉంటుంది.

. అపామార్గ పత్రం.( ఉత్తరేణి.) విషాహారం జీర్ణకోశ



వ్యాధులు జ్ఞానానికి అధిక ఆకలిని తగ్గిస్తుంది.

. తులసీ పత్రం.( తులసి.) విచారము జీర్ణకోశ వ్యాధులు మరియు ఊబకాయము తగ్గించడం. అధిక ఆకలిని తగ్గిస్తుంది జ్ఞానాన్ని వృద్ధి చేస్తుంది.

చూత పత్రం.( మామిడి.) మధుమేహ వ్యాధిని తగ్గిస్తుందిసర్వబంగబం . విరిగిన కీళ్లకు ఉపయోగం పడుతుంది వాతావరణంలో ఉన్న విష ప్రభావాన్ని తగ్గిస్తుంది

కరవీర పత్రం. (గన్నేరు). చర్మ వ్యాధులు కుష్టు వ్యాధి లక్షణాలు వ్రణాలు తగ్గిస్తుంది వెంట్రుకలు రాలకుండా కాపాడుతుంది మరియు పేనులం తగ్గిస్తుంది.

. విష్ణుక్రాంత పత్రం వాత సంబంధ వ్యాధులు మూర్ఛవ్యాధినితగ్గిస్తుందిజ్ఞాపకశక్తికి ఉపయోగిస్తుంది ఉపయోగపడుతుందినరాలకు బలం చేకూరుతుంది.

. దాడిమీ పత్రం. (దానిమ్మ.) ఉదర సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది రక్త వృద్ధి మరియు శుద్ధి చేస్తుంది అజీర్ణము మంట ఆ రుచి మొదలగు వికారాలను తగ్గిస్తుంది.

దేవదారు పత్రం( దేవదారు.) శ్వాస కాస మేధో వ్యాధులను తగ్గిస్తుంది చర్మ వ్యాధులు మందు దీర్ఘకాలిక పుండ్లను . తగ్గిస్తుంది.

మరువక పత్రం. మరువం. హృదయ సంబంధ వ్యాధులు చర్మ వ్యాధులు నందు కీళ్ళ వ్యాధులు ఉపయోగం ఉత్తేజాన్నిస్తుంది.

. సింధూర పత్రం (వావిలి..) వాత సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది విషాహార ద్రవ్యము కీళ్ళ వ్యాధులు శ్వాస సంబంధ వ్యాధులకు నందు ఉపయోగం.

జాజి పత్రం. చర్మ వ్యాధులు నోటికి సంబంధించిన వ్యాధులు ఉదర వ్యాధులు మొదలైన వ్యాధులను తగ్గిస్తుంది ఉత్తేజాన్నిస్తుంది.

. గండకీ పత్రం. (దేవకాంచనం).. హృదయ సంబంధ వ్యాధులు హర్ష చర్మవ్యాధులు రక్తాన్ని శుద్ధి చేయడంలో ఉపయోగపడుతుంది.

. షమీ పత్రము. (జమ్మి.) వాతావరణ శుద్ధికి ఉపయోగం శ్వాస సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

అశ్వత్థ పత్రం.( రావి.) బెరడు రక్తం ప్రవహించే వ్యాధులలో ఉపయోగపడుతుంది సంతాన కరము వాతావరణాన్ని నీటిని శుద్ధి చేస్తుంది..

అర్జున పత్రం.( మద్ది.) హృదయ సంబంధ వ్యాధులు దీర్ఘకాలిక గాయాలను తగ్గిస్తుంది. కీళ్ళ వ్యాధులను తగ్గిస్తుంది

. అర్క పత్రం.( జిల్లేడు.) విష చర్మ వ్యాధులు కుష్టు వ్యాధి దీర్ఘకాలం గాయాలను కీళ్ళ వ్యాధులను తగ్గిస్తుంది..

వర్షాకాలంలో వచ్చే అనేక రకములైన వ్యాధులను ఈ పండుగ సందర్భంగా చేసే ఉండ్రాళ్ళు పాయసం బెల్లం మరి తుమ్మికూర తీసుకోవడం వల్ల మన శరీరంలో ఉన్న క్రిమి సంబంధమైన పొట్టలో ఉండే క్రిములను నివారిస్తుంది మీకు ఏదైనా అవసరం ఉన్నచో దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి నీ సంప్రదించి మందులు వాడగలరు

# ఫోటో పోటీగా టిడిపి వైసిపి ప్రెస్ మీట్ లు బహిరంగ చర్చకు రావాలని టిడిపి నాయకులు సవాలు?

చిలమత్తూరు (జన సముద్రం న్యూస్ ఆగస్టు 26)

చిలమత్తూరులోమంగళవారంహైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటీవల హుస్సేన్ పురం ఘటనలో దాడికి గురైన వైసిపి ఎంపీపీ పురుషోత్తంరెడ్డి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించగా,టిడిపి నాయకులు అక్కడి చేరుకుని రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపారు.మండలంలో అవినీతి జరుగుతుందని వైసీపీ నేతలు ఆరోపిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.అయితే ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు టిడిపి నాయకులు అక్కడికి చేరుకుని రోడ్డుపై కూర్చొని నిరసనలు నిర్వహించారు.దీనివల్ల రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు,ప్రతిఆరోపణలు చేస్తూనినాదాలు చేశారు.వైసిపి నేతలు హుస్సేన్పురం దాడికి టిడిపి మద్దతుదారులే కారణమని ఆరోపించగా,టిడిపి నేతలు వైసిపి తప్పుడు ప్రచారం చేస్తూ కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.పరిస్థితి తీవ్రరూపం దాల్చే అవకాశం కనిపించడంతో పోలీసులు ఇరువర్గాలను అడ్డుకుని సముదాయించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

**వైసిపి ఎంపీపీపై బహిరంగ చర్చకు సవాల్ - టీడీపీ నాయకులు నాగరాజు యాదవ్**

చిలమత్తూరులో రాజకీయ ఉద్రిక్తత మధ్య టిడిపి నాయకులునాగరాజుయాదవ్వైసిపిఎంపీపీపురుషోత్తంరెడ్డి పై బహిరంగ చర్చకు సవాల్ విసరారు.

ఈ మేరకు మండల కేంద్రంలో ఆందోళన అనంతరం టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.చిలమత్తూరు టిడిపి నాయకుడు నాగరాజు యాదవ్,ఎంపీపీ గతంలో భూకబ్జాలకు పాల్పడ్డారని, వాటిని కప్పిపుచ్చుకోవడానికి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.ఎంపీపీ పురుషోత్తం రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, నాగరాజు భూకబ్జాలకు పాల్పడి వైసిపి కార్యకర్తలపై దాడులకు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు.ఈ





ఆరోపణలకు స్పందించిన నాగరాజు యాదవ్,"వైసిపి పాలనలోనీవుఏరకంగాదాడులకు ప్రోత్సహించావో, ఏ మేరకు భూకబ్జాలకు పాల్పడ్డావో మండల ప్రజలందరికీ తెలుసు.నీవు ఎలాంటి వాడో,నేను ఎలాంటి వాడో బహిరంగంగా చర్చించాలి"అని ఘాటుగా చెప్పి సవాల్ విసరారు.

# ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన కొత్త మాసు శ్రీరామమూర్తి



**జనసముద్రంన్యూస్,మాచర్ల ,ఆగస్టు 26:**
ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికై.. ఆరంభంలోనే సంచలనాలు సృష్టించి మాచర్ల నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన కొత్తమాసు శ్రీరామమూర్తి ఇటీవల కాలంలో ఆయన అధ్యక్ష బాధ్యతకు రాజీనామా లేఖను అధిష్టానానికి సమర్పించినా.. ఆయన పనితీరును, చేసిన సేవా కార్యక్రమాలను, యూనియన్ సభ్యులను ఏకతాటిపై తీసుకువచ్చిన విధానాన్ని గమనించిన అధిష్టానం(పెద్దలు) రాజీనామాను స్వీకరించలేదు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు సారధ్యంలో, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యా ధరణి మురళి ప్రోత్సాహంతో మాచర్ల నియోజకవర్గ అధ్యక్షునిగా కొత్త మాసు శ్రీరామమూర్తి ఆ పదవిలో కొనసాగాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఆదేశించడం జరిగింది. వారి ఆదేశాలను గౌరవించి ఏపీయూడబ్ల్యూజే మాచర్ల నియోజకవర్గం అధ్యక్షునిగా కొత్తమాసు శ్రీరామమూర్తి కొనసాగడం మాచర్ల నియోజకవర్గం మీడియా మిత్రులకు మంచి పరిణామంగా చెప్పవచ్చు.



# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కలిసిన మాచర్ల టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, ఆగస్టు 26**
మున్సిపల్ వైస్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కలివెల జ్యోతి కిషోర్ , మాజీ కౌన్సిలర్ జానీ, టీడీపీ నాయకులు ఎన్.రవి మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాల పంపిణీ



**మిర్యాలగూడ పట్టణం.ఆగస్టు 26.(జనసముద్రం న్యూస్):**
మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని మట్టి గణపతుల విగ్రహాలను పట్టణ ప్రజలకు మహిళలకు పంపిణీ చేశారు,

**ఇట్టిసందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ**
దేశ నలుమూలల ఆదిదేవుడుగా కొలుచుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని విగ్రహం ఎంత చిన్నగా ఉన్నా వేడుక ఘనంగా చేసుకోవాలని రాబోయే రోజుల్లో అన్ని కులాలు మతాలు అన్ని పార్టీలను ప్రజలను కలుపుకొని ఒక కమిటీగా ఏర్పాటు చేసి నియోజకవర్గ వ్యాప్తంగా మట్టి గణపతుల విగ్రహాల వినియోగం పెంచేందుకు పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి రాజశేఖర్ రాజు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు, వినాయక చవితి శుభాకాంక్షలు.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**- తొలి పూజలందుకునే విఘ్నేశ్వరుడు అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలి.**
**- సీఎం చంద్రబాబునాయుడు సుపరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలద్వారా అందరికి సంక్షేమం అందిస్తున్నాము.. మంత్రి మండిపల్లి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26:**
: తొలి పూజలందుకునే విఘ్నేశ్వరుడు అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ..రాష్ట్ర రవాణా, యువజన , క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి, పచ్చదనం మరియు పరిశుభ్రతతో పండుగను జరుపుకోవాలని,
మన రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అందరం కలిసి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో భగవంతుని దయవల్లన సుపరిపాలన ఏర్పడిందని, సియం చంద్రబాబునాయుడు పరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలఅమలుతో అందరికి సంక్షేమం అందిస్తున్నామని , దేవుడి దీవెనలతో ఆటంకాలు లేకుండా రాష్ట్రం అభివృధి పథంలో సాగిపోవాలని మంత్రి ఆకాంక్షించారు

# జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సూచనలు

**- అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్ ను పరిమితిలోనే వాడండి**
**- ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి.. రహదారులపై వాహనాలను అడ్డుగా నిలపవద్దు**
**- నిమజ్జన సమయంలో.. పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించండి**
**- మద్యపానం తాగి వేడుకల్లో పాల్గొనవద్దు**
**- చిన్నారులు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపండి**
**- సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు 26 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకుందాం... జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, చెప్పుకొచ్చారు
వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ



వి.విద్యాసాగర్నాయుడు,ఐపీఎస్.“గణనాథుడిఆశీస్సుల తో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలి. ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగివిజయాలుసిద్ధించాలి”అని ఆయన ఆకాంక్షించారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ప్రజలను ఉద్దేశించి వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు..

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలే ముద్దు ..తహసిల్దార్ నరసింహ కుమార్

**- రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాల వల్ల మానవ మనుగడకే ముప్పు...అర్బన్ సీఐ వెంకట చలపతి**
**- ప్రజలందరూ ఆనందంగా పండగ జరుపుకోవాలి .మున్సిపల్ కమిషనర్ జి రవి**
**- ప్రతిభా కళాశాల ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం.. అరమాటి శివగంగి రెడ్డి**





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26:**
పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలు,ప్రతిమలతో వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని తహసిల్దార్ నరసింహ కుమార్,అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి,మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి లు కోరారు.
రాయచోటి పట్టణంలో ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్,మానవత సంస్థ చైర్మన్.అరమాటి శివగంగి రెడ్డి సౌజన్యంతో మానవత సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి తహసిల్దార్ నరసింహ కుమార్,అర్బన్ సీఐ వెంకటా చలపతి, మున్సిపల్ కమిషనర్ జి రవి లు ముఖ్య అతిథులుగా హాజరై మానవత సంస్థ ప్రతినిధులు తో కలిసి మహిళా భక్తులకు సుమారు మూడువేలు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా కులమతాలకతీతంగా జరుపుకునే పండుగలలో వినాయక చవితి ఒక్కటిదన్నారు.
వినాయకమండపాలవద్దఆధ్యాత్మికతనుపెంపొందించే టువంటి కార్యక్రమాలను నిర్వహించే లా కమిటీ నిర్వాహకులుబాధ్యతవహించాలన్నారు.ప్రభుత్వ, పోలీస్ నియమ నిబంధాలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత మైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు.ప్రతి ఏడాది కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన అరమాటి శివంగంగి రెడ్డి,మానవతా సంస్థ కుటుంబ సభ్యులను ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేశారు.పర్యావరణం పరిరక్షణలో బాగంగా తమ వంతు సహాయంగా ప్రతి ఏడాది మా కళాశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అరమాటి శివగంగి రెడ్డి.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి,ఆత్మీయ సహకార కమిటీ అధ్యక్షులు చింతంరెడ్డి వెంకట్రామి రెడ్డి,కో చైర్మన్ షకీల్, ఉపాధ్యక్షులుమురళిమోహన్,బోజనపు శివరామకృష్ణ, ట్రెజరర్ టేకూరి నాగార్జున,మాజీ అధ్యక్షులు గండ్లపెంట ఖాదర్ బాషా,సుదర్శన్ రెడ్డి,బి ఏ నాగయ్య,జయచంద్ర, అశ్రఫ్ అలీ తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకుందాం:జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 2 6**
వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ . “గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలి. ప్రజల జీవితాల్లోని విఘ్నాలు తొలగి విజయాలు సిద్ధించాలి” అని ఆయన ఆకాంక్షించారు. ఎస్పీ ప్రజలను ఉద్దేశించి వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా, ఆనందంగా, సంతోషకర వాతావరణంలో



నిర్వహించుకోవాలని,పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**జిల్లా పోలీసుల సూచనలు**
అధికశబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్ను పరిమితిలోనే వాడండి.
ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి, రహదారులపై వాహనాలను అడ్డుగా నిలపవద్దు.
నిమజ్జన సమయంలో పోలీసుల సూచనలు, మార్గదర్శకాలు పాటించండి.
మద్యపానం చేసి వేడుకల్లో పాల్గొనవద్దు.
చిన్నారులు,వృద్ధుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపండి.
సామాజిక మాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు..

# దుర్గమ్మ ఆలయం గోపురం నిర్మాణానికి కలశం వితరణ.

**-వితరణ దాతను యర్రగుంట వాసి, జయన్న .**
**-దాతను హర్షించి, అభినందించిన గ్రామ స్థులు.**





**కుందుర్పి, ఆగస్టు 26, జనసముద్రం న్యూస్**
మండలంలోని యర్రగుంట గ్రామంలో వెలిసిన దుర్గమ్మ ఆలయానికి గోపురం పైన కలశం పెట్టాలని ఆ గ్రామస్తులు సంకల్పించారు.
ఈ క్రమంలోనే యర్రగుంట నివాసి,గుంతకల్లులో స్థిరపడిన యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఆలయ కమిటీ సభ్యులకు 15 వేలు రూపాయలు విలువ చేసే కలశం అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు హర్షించి అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వితరణ దాతకు ఆ దేవుడు చల్లగా దీవించాలని అనుగ్రహం కల్పించాలని ఆ దుర్గామాతను వారు కోరారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో జయన్న కుటుంబ సభ్యులు 2. 5 అడుగుల గోపుర కలశంను అందచేశారు. మహిళలు జ్యోతులతో కలశం ను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి పూజా కార్యక్రమం ఘనంగా చేపట్టారు..
ఈ కార్యక్రమంలో యువకులు,రాయుడు, మనోజ్, బాలు తదితరులు దాతలు సహకారంతో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలింగప్ప, గ్రామ పెద్దలు, వన్నూరప్ప , తిప్పేస్వామి,వన్నూరస్వామి,అంజినేయులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం... పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం.:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.





**రాయచోటి, జనసముద్రం న్యూస్ ఆగస్టు 26**
లిమట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం... పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం -ప్రజలకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
వినాయక చవితి పండుగను పురస్కరించుకొని... జిల్లా కాలుష్య నియంత్రణ మండలి మరియు రాయచోటిపురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో... మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
కలెక్టర్ ఆధ్వర్యంలో మొత్తం 1500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ముందుగామట్టి వినాయక విగ్రహాలకు శాస్త్రోక్తకంగా పూజలు నిర్వహించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.
లిసహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని.. పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.
లిమట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం.
ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలను వాడి నీటి కాలుష్యం, భూమికాలుష్యం చేయకూడదు.
రసాయనికంగా కృత్రిమ రంగులతో కూడిన గ్రహాలను వాడి నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యంఅవుతుంది.భూమి సారవంతం తగ్గుతుంది. త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయి
వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందాం. మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందాం. చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత:
జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి
ముఖ్యంగా పూజా సామగ్రిని కొన్నప్పుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో ఇస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇష్టానుసారంగా వినియోగించి పడేయడం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతోంది.
ఈ కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుధా, రాయచోటి తాసిల్దార్ నరసింహ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి రవి, ఏ ఈఈ అనిల్ కుమార్ రెడ్డి, అనాలసిస్ట్ సునీల్ కుమార్, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ముగిసిన ఒంటిమిట్ట కోదండరాముని పవిత్రోత్సవాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 26:**
ఒంటిమిట్ట కోదండరాములు పవిత్రోత్సవాలు మంగళవారం తో వైభవంగా ముగిశాయి
యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడురోజులపాటు పవిత్రోత్సవాలు నిర్వహించారు.
పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 24వ తేదీ యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, ఆగస్టు 25న పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆగస్టు 26న యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగిశాయి.
ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు వీణ రాఘవాచారి శ్రవణ్ కుమార్ మనోజ్ కుమార్ పవన్ కుమార్ పాల్గొన్నారు.



# కుందుర్పిలో ఘనంగా మారెమ్మ జాతర..

-అమ్మవారికి మహిళల జ్యోతుల ప్రదర్శన.
-అమ్మవారిని పల్లకిలో అధిష్ఠింపజేసి ఊరేగింపు ప్రదర్శన.
-భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠితో జాతర..

**కుందుర్పి, ఆగస్టు,26, జనసముద్రం:**
మండల కేంద్రమైన కుందుర్పిలో, మండల కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన గౌడ తిమ్మనపల్లి, గౌడ సముద్రం గ్రామం తదితర గ్రామాలలో ఓకె రోజు మంగళవారం మారెమ్మ జాతర అత్యంత ఘనంగా జరగడం విశేషం. మంగళవారం తొలివారం కాగా మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వెనుక భాగంలో మారెమ్మ దేవాలయం వెలిసింది. ఈ క్రమంలోని మారెమ్మ మూలవిరాట్ విగ్రహానికి అర్చకులు, పేద పండితుల మంత్రోచ్చరణ నడుమ అమ్మవారికి విశేష పూజలు చేపట్టారు.
తొళత అమ్మవారు ఆదిశక్తి ప్రతిరూపంగా నిలిచిన మారెమ్మకు నిమ్మకాయలు, వేపాకు, వివిధ రకాల పూలమాలతో సుందరం సూపర్లను విశేషంగా అలరించేలా అలంకరణ చేశారు. అనంతరం గ్రామ మహిళలు ,పెద్దలు ఆధ్వర్యంలో వురాళ్ళ మోదుతో అమ్మవారికి జ్యోతుల ప్రదర్శనతో ఆలయం చేరుకొని మూడు ప్రదర్శనలు చేసి అమ్మవారికి జ్యోతులు, బోనాలను సమర్పించి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. భక్తులకుతీర్థప్రసాదలనుపంచిపెట్టారు నిర్వాహకులు. అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించి తమను చల్లగా దీవించాలని అమ్మ అనుగ్రహం భక్తదులు పొందారు .
అనంతరం సాయంత్రం దేవత మూర్తిని పల్లకిలో అదిష్టంప చేసి పూలమాలతో అలంకారం చేశారు. అమ్మ వెండి ముఖం కవచంతో ధరింపజేసి అమ్మవారిని వుర్రాల మోదుతో ఆలయం నుంచి గ్రామ పురవీధుల గుండా కెనరా బ్యాంక్ వరకు ఊరేగింపు ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శన ర్యాలీలో భక్తాదులు వురాళ్ల మోదుకు అనుగుణంగా నృత్య ప్రదర్శించిన చూపర్లను విశేషంగా అలరించారు.



ఇంతకు మునుపు ఉదయం ఆలయానికి పచ్చటి తోరణాలతో, వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.
ఈకార్యక్రమంలోభక్తాదులు,మహిళలు ,గ్రామస్తులు, విరివిగా గా పాల్గొన్నారు.

# మానవసేవే -మాధవ సేవ

- అక్షర ప్రైవేట్ పాఠశాల
- అధినేతలు ఆర్ మల్లికార్జున, ఆర్ స్రవంతి దంపతులు.

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ ఆగస్టు 26**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం అక్షర ప్రైవేట్ పాఠశాల/ స్కూల్ ,అధినేతలు రాయి. మల్లికార్జున్, రాయి. స్రవంతి దంపతులు చిట్వేలి మండలం ప్రముఖ విద్యాలయం అక్షర స్కూల్ అధినేతలు వారి తనయుడు క్రిష్ కార్తికేయన్ 14వ పుట్టినరోజు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చేరుకొని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ మరియు ఆశ్రమ బృందం వారి ఆధ్వర్యంలో 26. 8 .2025 దివ్యాంగులకు, వృద్ధులకు, బాల బాలికలకు అద్భుతమైన భారీ అన్నసంతర్పణం జరిపించారు
మధ్యాహ్నం మరియు రాత్రి అక్షర ప్రైవేట్ పాఠశాల/ స్కూలు అధినేతలు వారి తనయుడు పుట్టినరోజు



సందర్భంగా అద్భుత అన్నదానం వారి చేతుల మీదుగా వడ్డించారు, జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి మరియు ఆర్గనైజింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్యఆధ్వర్యంలో జరిపించారు.

# పదవి విరమణ పొందుతున్న జనరల్ మేనేజర్ ఎస్ డి ఎం. సుభాని (కో-ఆర్డినేషన్)కు సన్మానం,



**జనసముద్రం న్యూస్,ఆగస్టు 26:**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు




అన్నారు, సింగరేణి సంస్థలో 42 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్) ఎస్ డి ఎం. సుభాని ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి, వారు సింగరేణి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు, జిఎం (పి సి ఎస్) ఎం. నరసింహారావు, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, ఏటీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (ఈ & ఎం) మదన్మోహన్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డీజీఎం (పర్సనల్)డి.కిరణ్‌బాబు,సింగరేణిఎస్టి అసోసియేషన్ ప్రెసిడెంట్ పంతుల, ఎస్సీ లైజన్ ఆఫీసర్ వెంకటయ్య, డీజీఎం (వాటర్ సిస్టం) జనగామ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ పులి సురేష్ పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లి మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు. యనమల మదన్మోహన్

## మట్టి విగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి



**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఆగస్టు 26:**
అందరికీ ఆదిగురువు, శుభాలను కలుగజేసేవాడు విజ్ఞానానికి సంకేతంగా, విజయానికి మార్గదర్శిగా సర్వవిఘ్నాల అధిపతి శ్రీ వినాయకుడు నిలుస్తారని తెలుగుదేశం లక్కిరెడ్డిపల్లె మండలం ఇంచార్జ్ యనమల మదన్మోహన్ పేర్కొన్నారు. వినాయకుడు అంటే అంకిత భావానికి, అదృశ్య శక్తికి, అసాధ్యాన్ని సాధ్యమయ్యే బలానికి ప్రతీక,ప్రతి కార్యం ఆయన ఆశీర్వాదంతోనే సాఫల్యాన్ని పొందుతుందన్నారు.చదువుకు, జ్ఞానానికి, విజయానికి,సామర్థ్యానికి మొదటిపీఠిక గణపతిదేనన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అందువలన మట్టి విగ్రహాలను పూజించాలని సూచించాడు భక్తితో పూజ చేయడం ఎంత అవసరమో, భూమాతను కాపాడటం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. అందుకే మట్టి గణపతులను ఉపయోగించి, ప్రకృతికి అనుకూలంగా పండుగ జరుపుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. వినాయకుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతులు,ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో, అభివృద్ధి పథంలోముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా యనమల మదన్మోహన్ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశాడు

# గణేష్ ఉత్సవ శాంతి కమిటీ సమన్వయ సమావేశం

- సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు
- గణపతి ఉత్సవ నిర్వాహకులు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండి మండల కేంద్రంలో గ్రామాలలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా ఎటువంటి ప్రమాదాలు ఆవాంచనీయ సంఘటనలు తప్పిదాలు మరియు శాంతిభద్రతలకు భంగం కలగకుండా చొప్పదండి మండల పోలీసు శాఖ రెవెన్యూ విభాగం ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ మండల పంచాయతీ రాజ్ శాఖ విద్యుత్ శాఖ అధికారులు వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గణపతి ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం మరియు సమన్వయ సమావేశం నిర్వహించారు..
ఇట్టి సమావేశంలో వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ తీయవలని నజాగ్రత్తలు పాటించవలసిన నియమాల గురించి తెలిపారు.
ఈ సందర్భంగా కల్పించాల్సిన సౌకార్యాల గురించి గణేష్ ఉత్సవ నిర్వాహకుల ద్వార సలహలు, సుచనలు అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల





విషయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు, ప్రమదాలు జరగకుండా చొప్పదండి ఎస్ఐ నరేష్‌రెడ్డి గణపతి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు సలహాలు ఇచ్చారు.
వాటిలోగణవతివిగ్రహాలనుతరలించేటప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తు వెల్లలని లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని, మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు దీపాల ద్వారా లేదా షార్ట్ సర్క్యూట్ ద్వారా జరగకుండా చూసుకోవాలన్నారు.
ఒకవేళ జరిగితేమంటలనుఅదుపు చేయ్యటానికి అందుబాటులోకావాల్సినపరికరాలుఉంచుకోవాలన్నారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారుమరియుగణపతి ఉత్సవ నిర్వాహకులు మండపాలవద్దరాత్రిసమయాల్లోపడుకోవడంతద్వారా మండపాలవద్దరక్షణఉంటుందని నవరాత్రుల ఉత్సవాలను సోదర భావంతో ఇతరులకు ఇబ్బంధి కలగకుండా జరుపుకోవలని ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు.

# షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు

**బోనకల్ మధిర నియోజకవర్గం ఖమ్మం జిల్లా**
**జన సముద్రం న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26:**
మండల కేంద్రంలోని స్థానిక షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిపారు.
చిన్నారులు కూరగాయలు, పండ్లు, పప్పులు, మట్టి, పసుపు, పిండి, చెక్క తోటి అనేక రకాల బుజ్జి గణపతుల్ని తయారు చేసారు.
ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ వినాయక చవితి గొప్పతనాన్ని వివరిస్తూ చిన్నారులను అభినందించారు.
అలాగే పిల్లల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్



అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పూజ అత్యంత శ్రేష్టం




- వినాయక చవితి ఉత్సవాలు దేశ ఐక్యతను చాటాలి
- రామంతపూర్ మహాత్మ జ్యోతిరావు పోలీస్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్..

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,**
**జన సముద్రం ఆగస్టు 26 ఉప్పల్ ఇంచార్జ్:-**
మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి, వినాయకుడి పండుగను ఘనంగా జరుపుకోవాలని రామంతపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షుడు బుర్ర





మహేందర్ ముదిరాజ్ సూచించారు. మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం పర్యవేక్షణలో బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బుర్ర మహేందర్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం వినాయక చవితి జరుపుకోవాలని, పర్యావరణానికి హాని లేకుండా మట్టి విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని మహేందర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అనిల్ సాగర్ ,గంగపుత్ర సంఘం అధ్యక్షులు మల్లయ్య, బుర్ర నరసింహ, సింగారపు మల్లేష్ యాదవ్, డి రాజుపాల్,సబిత, అనురాధ, అలివేలు, మాధురి,కెపి శాంతా, సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్లా వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు.
కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లలచెరువు మండల సిఐటియు కన్వీనర్ గా బొజ్జ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ గా నాగమల్లేశ్వరి.



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 26 పుల్లలచెరువు.**
పుల్లలచెరువు మండల సిఐటియు కన్వీనర్ గా బొజ్జ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ గా నాగమల్లేశ్వరి అధిష్టానం నియమించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బలహీన వర్గాల పక్షాన నిలబడి మా బాధ్యత నిర్వహిస్తామని, పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని, మా వంతు పేద ప్రజలకు అందుబాటులో ఉండి, మా వంతు కృషి చేస్తామన్నారు. పార్టీలో తమను గుర్తించి పదవి ఇచ్చేందుకు సహకరించి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా యోగమ్మ, సుజాత, సరస్వతి, సునీత, ఎన్ వెంకటేశ్వర్లు, జయ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# గీతా విద్యాలయంలో మట్టి వినాయకుని విగ్రహాలను ప్రదర్శించిన విద్యార్థులు

- మట్టి వినాయక విగ్రహాలను పూజించండి
- పాఠశాల డైరెక్టర్ లింగారావు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
చొప్పదండిలోని గీతా విద్యాలయంలో విద్యార్థులు బంకమట్టితో వినాయక విగ్రహాలను తయారుచేసి ప్రదర్శించారు.
ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాసమడుగు లింగారావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయన పదార్థాలతో తయారు చేసే విగ్రహాలు కాకుండా బంకమట్టితో లేదా పిండితో తయారుచేసే విగ్రహాలనే ఆరాధించాలని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు తెలిపారు.
దీనివల్ల పర్యావరణానికి మేలు జరిగి మానవాళి మరియు ఇతర పశుపక్షాదులు ఆనందంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి, ప్రిన్సిపాల్ తాళ్లపల్లి కనకయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## గీతాంజలి హైస్కూల్లో ఘనంగా వినాయక చవితి సెలబ్రేషన్స్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 26**
మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి స్కూల్స్ ఆధ్వర్యంలో వినాయక చవితి సెలబ్రేషన్స్ చాలా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు గణేష్ ని యొక్క ముఖ్య ప్రాముఖ్యత త గురించి ఎంతో తెలుసుకు న్నారు ఈ పండుగ ఎందుకు చేసుకుంటాము దానికి సంబంధించిన పూర్తి వివరాల సంబంధించిన వివిధ రకాలనృత్యాలు పాటలు ఉపన్యాసాలు చాలా అలరించారు

ఈ కార్యక్రమాన్ని నిర్దేశిస్తూ మాట్లాడుతూ గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ ఈ పది రోజుల పండుగ ఎందుకు చేసుకుంటాము ఈ వినాయక చవితి యొక్క ప్రాముఖ్యత ఎలా ఉంటుంది అని చెక్కగా వివరించారు పిల్లలకి అనంతరం కార్యక్రమంలో శ్రీమతి మమత ప్రియాంక సర్దార్ వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26:**
ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే సమాజం బాగుంటుందని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్‌మేనేజర్ కె. శ్రీనివాసులు అన్నారు, మంగళవారం రోజున జైపూర్ మండలంలో ఎల్కంటి గ్రామంలో సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు, ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాగూర్ మోహన్ సింగ్, ఎస్ ఓ టు జీఎం ఎం. బండారి శంకర్, వైద్యాధికారి రవీందర్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి,



గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు

## డిండిలో ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ బోనాలు





**జనసముద్రం న్యూస్ ఆగస్టు 26: డిండి :**
నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంగరంగ వైభవంగా శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను కాలనీవాసులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లు,డిజె పాటలతో గ్రామ పురవీధులలో శోభాయాత్ర నిర్వహించి బొడ్రాయి వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.
అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్దకు చేరుకొనిపాడిపంటలతో,పిల్లాపాపలతో,సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.
ఈ కార్యక్రమంలో హుస్సేన్, సాయిలు,రామస్వామి, గంగయ్య,యాదగిరి, వెంకటయ్య, బాలయ్య,వెంకటయ్య, గోవర్ధన్,అర్జున్,ఉతుకాంత్,రాములు,కె. రాము,తేజ, గణేష్, సాయిబాబు,వెంకటేష్,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా టిడిపి కౌన్సిలర్ కలివల జ్యోతి ఎన్నిక

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 26:**
శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆశీస్సులతో మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గా కలివల జ్యోతి ఎన్నికైన సందర్భంగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, కొమెర అనంతరాములు ఆమెను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజల కు అందజేత






**రాయికల్ జనసముద్రంన్యూస్,ఆగష్టు 26**
యూత్ ఈకో క్లబ్ ద్వారా గణపతి ప్రతిమలను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొల్లూరు సంతోష్ పిల్లలతో రెండు రోజుల క్రితం తయారుచేసి ఈరోజు ఇక్కడ ఇటిక్యాల గ్రామంలో ప్రజలకు అందజేశారు పర్యావరణాన్ని చెడు చేయకుండా కాపాడే ఈ మట్టి గణపతులని యూత్ ఏకో క్లబ్ పిల్లలు ఉపాధ్యాయులు గ్రామంలో తిరుగుకుంటూ ప్రతి ఇంటికి అందజేశారు ఉత్సవం కొద్దీ ప్రజలు ఈ గణపతులను ఆదరించారు ఇలా పర్యవరానికి హాని కలగాకుండా పిల్లలకు తెల్పామని మునుముందు పిల్లలా ద్వారా తల్లిదండ్రులకు కూడా తెలుస్తుంది
ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోల్లూరి సంతోష్
ఉపాధ్యాయూలూ ఊసుకోల శ్రీధర్ జుంబర్తి నరేష్ ఊరేడి రమేష్ పుందరి నర్సయ్య విద్యార్థులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి.



**జనసముద్రం న్యూస్ ఆగస్ట్ 26 పుల్లల చెరువు.**
మండలం సిఐటియు మండలం మహాసభ స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు బొజ్జ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.
ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి డికేఎం రఫీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా అధికారంలో వచ్చిన వెంటనే స్కీం వర్కర్లందరినీ వేతనాలు పెంచుతామని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందని హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను హరిస్తూ కార్పొరేటర్ లబ్ధి చేకూర్చే విధానాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 000/- ఇవ్వాలని ఆయన అన్నారు. జాతి సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.
ప్రజల కార్మికులపై భారంగా మోపిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్ల విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
జాతి సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టే విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. స్కీం వర్కర్లు అందరినీ రెగ్యులర్ చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. ప్రజలు ,కార్మికులపై సద్దుబాటు చార్జీల పేరుతో భారంగా మోపిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని స్మార్ట్ మీటర్ల విధానాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డు ను పునర్దించి సంక్షేమ పథకాల అమలు చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో జరగనున్న సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బొజ్జ వెంకటేశ్వర్లు సుజాత యోగమ్మ నాగమల్లేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో ఏ శ్యామల మంగమ్మ అంజమ్మ బేబీ రాణి కుమారి, సుబ్బులు సరస్వతి , వీర నారాయణమ్మ భారతి, కే కళ్యాణి, అక్కరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు .



## హెచ్ఎండిఏ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.26)జనసముద్రం న్యూస్

బోడుప్పల్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మంగళవారం రోజున హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ బోడుప్పల్ పరిధిలో రోడ్ల నిర్మాణం,రోడ్ల విస్తరణ,సదుపాయాల మెరుగుదలకు హెచ్ఎండిఏ నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



ఈ నిధులతో స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు,రవాణావ్యవస్థ మరింత మెరుగవుతుందని అన్నారు.అలాగే భవిష్యత్తులో బోడుప్పల్ ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని లైబ్రరీ,మినీ ఫంక్షన్ హాల్స్ వంటి సామాజిక వసతుల కోసం నిధులు మంజూరు చేయాలని ఆయన హెచ్ఎండిఏ కమిషనర్‌ను కోరారు.ప్రజలకు అవసరమైన వసతులు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అజయ్ యాదవ్ హామీ ఇచ్చారు.అదే విధంగా బోడుప్పల్ లో రెండు వైకుంఠ దామాల నిర్మాణాల కోసం కూడా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పై అంశాల పట్ల హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ బోడుప్పల్ అభివృద్ధి అవసరాలను గమనించి,సాధ్యమైన మేరకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.కమిషనర్ ను కలిసిన వారిలో మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి,సీసా వెంకటేష్ గౌడ్,భూక్య సుమన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి 26,

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రోజున జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోనిసామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైనమందులనుఅందుబాటు లో ఉంచుకోవాలని తెలిపారు.

వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని





తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలు పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ. ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు, 10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన పేదల గ్రామీణ సంఘం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జన్నారం మండలం ఆగస్టు 26

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో జన్నారం మండలంలోని గాంధీనగర్ కాలనీ సమీపంలోని సర్వేనెంబర్ 72 .73. 74. మూడు ఎకరాల సీలింగ్ భూమి ఉన్నదని ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఆ భూమిని కేటాయించాలని జన్నారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి కి పేదల గ్రామీణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అనంతరం గ్రామీణ పేదల సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలావత్ రామదాసు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక నానా ఇబ్బందులు గురవుతున్న పేద ప్రజలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలను కేటాయించాలని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ధారంగుల ఎల్లయ్య జిల్లా సహాయక కార్యదర్శి బోడ కిషన్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు







ఎనుముల నరసయ్య జిల్లా నాయకులు చందం రాజమౌళి జిల్లా నాయకురాలు దేవరకొండ సంధ్య మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామ దేవత గుడి దగ్గర పనస మొక్కలు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, ఆగస్టు 26:

మండలంలోని ముష్టికుంట గ్రామంలో గ్రామ దేవత పూ రమ్మ తల్లి గుడి దగ్గర గ్రామ పంచాయతీ సెక్రెటరీ షేక్ సైదులు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, పంచాయతీ సిబంది, గ్రామప్రజలు, సిఐ మధు, ఎస్సై వదిన వెంకన్న సమక్షంలో స్వచ్ఛమైన పనస ముక్కలను నాటటం జరిగింది.

అదేవిధంగా గ్రామంలో మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి మార్గాలు నడవాలని సి ఎ మధు తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లలు మరి నాగేశ్వరావు, కందికొండ శ్రీను, బంధం శ్రీనివాసరావు, సంగాపు శీను, కొండలరావు, చెల్లి ప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు .






## జన్నారం తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు




జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఆగస్ట్ 26 జన్నారం మండలం

మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఈరోజు బిజెపి రాష్ట్ర పార్టీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తూ జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి మండల రెవెన్యూ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్లిన బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయిందని వాటిని వెంటనే అమలు చెయ్యాలని, మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి మరియు 133 కెవి లైన్,మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి,మరియు రోటి గూడ బండ ఒర్రే దగ్గర కొత్తగా బ్రిడ్జి నిర్మించాలి,జన్నారం నుంచి కవ్వాల్ వరకు రోడ్డు నిర్మాణం, బాదం పెల్లి వద్ద కల్వర్టు చింతగూడెం లక్ష్మీదేవి రోడ్డు మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్ సిస్టం ఇరువైపులా డ్రైనేజీ అర్హులైన పేదలకుఇందిరమ్మ ఇల్లు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జన్నారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి కి వినతి పత్రం అంద చేశారు అలాగే జన్నారం మండల కేంద్రంలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలుచాలరాకాలఇబ్బందులుఎదుర్కొంటున్నప్పటికీ పై డిమాండ్స్ నన్నిటిని వెంటనే పూర్తి చేయాలని అలాగే ఏదైతే ఎలక్షన్ల టైంలో ఇచ్చిన గ్యారంటీలను అమలుపరచకపోతే రాబోయే ఎలక్షన్లలో తెలంగాణ రాష్ట్ర ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుండవరపు మధుసూధన్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ కొంతం శంకరయ్య, మండలప్రధానకార్యదర్శిరమేష్‌గౌడ్,జగన్,నాయకులు జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ యాదవ్,మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులు బోడ తిరుపతి,ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్,జిల్లా నాయకులు గోలి చందు,శక్తి కేంద్రం ఇన్చార్జి భూక్యా సదాసింగ్,మాజీ మండల అధ్యక్షులు మందపల్లి వీరచారి,దేవునిగూడెం బూత్ అధ్యక్షులు కందుల రమేష్,పట్టణ అధ్యక్షులు రాగుల సూర్యం,రమేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వినోదంగా వినాయక పండగ చేసుకోండి

-వినోదం మాటున విషాదం సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు.
-నిబంధనలను పాటించాల్సిందే.
-పోలీసులను అనుమతి తప్పనిసరి.
-ఈనెల 29న సాయంత్రం 5 గంటలలోపు నిమజ్జనం ముగించాల్సిందే.
-ప్రశాంతతకు భంగం కలిగించవద్దు.
-త.కార్యాలయంలో అవగాహన సదస్సు.

కుందుర్పి, ఆగస్టు 26, జనసముద్రం

ఈనెల 27న వినాయక చవితి పర్వదినం, ఈ క్రమంలోనే పర్వదినం సందర్భంగా ఈనెల 27, 28 ,29 ,వరకు వినాయక చవితి పండుగను నిర్వహించే నిర్వాహకులు వినోదంగా జరుపుకోవాలే తప్ప, వినోదం మాటున ఏ కుటుంబంలో కానీ విషాదంకు పాల్పడేలా అందుకు కారకులపైన కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ ఓబులేష్, కంబదూరు ఇంచార్జ్, ఎస్ఐ, లోకేష్ లు ప్రజలకు ,నిర్వాహకులకు సూచించేలా పేర్కొన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో వినాయకుని విగ్రహం ఏర్పాటుచేసి మంటపాలు, నిర్వాహకులకు గ్రామస్థులకు శాంతి భద్రతలపై కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్, ఎస్సై మాట్లాడుతూ. వినాయకుని విగ్రహాలు ఏర్పాటుకు మంట పాలు నిర్వహించే నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, కోరారు. నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు విస్మరించి ఘర్షణలకు పాల్పడడం, అలజడులు సృష్టించడం, మద్యంతాగి ఇతరులకు ఇబ్బంది పెట్టిన, ప్రశాంతతకు భంగం కలిగిస్తే అలాంటి వారిపై చట్టరిత్య చర్యలు తీసుకుంటామని చెప్పారు ఈ వేడుకలను మూడు రోజులు పాటు సంతోషంగా ముగించుకోవాలని, 29న సాయంత్రం ఐదు గంటలకు గణేష్ నిమజ్జనం



తరలించే కార్యక్రమం ముగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు,పోలీసులుతో సహా ప్రశాంత వాతావరణంలో జరుపుకోనేలా భాగస్వామ్యం చేయాలని కోరారు. కుంటలు, వాగులలో, నీరు అధికంగా నిల్వ ఉన్నందున పిల్లలను నిమజ్జనం కార్యక్రమానికి తీసుకెళ్లవద్దని, మంట పాలకు కరెంట్ అర్థ లేకుండా చూడాలని , డీజేలో అనుమతి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.






Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram